విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శుక్రవారం 25 ఏప్రిల్ 2025 8 పేజీలు

కృష్ణాజిల్లాను అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలుపుదాం

జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : అధికారం చేపట్టిన 11 నెలల్లో కృష్ణాజిల్లా అన్ని రంగాల్లో, అన్ని శాఖల్లో ముందంజ లో ఉందని, ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రం లోనే కృష్ణాజిల్లా మొదటి స్థానంలో నిల వడం అభినందనీయమని, పదవ తరగతి ఫలితాల్లో గత ఏడాది కంటే మెరుగైన ఫలితాలు సాధిం చడం హర్షనీయమన్నారు. వేసవిలో గ్రామాల్లో, పట్టణాల్లో తాగునీటి సమస్య రాకుండా గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్, భీమా, వైద్య సేవల శాఖా మంత్రి మరియు కృష్ణాజిల్లా ఇన్చార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్ జిల్లాలోని వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, -మిగతా 2 లో ...

హామీల అమలులో విఫలం

యువత మార్పు కోసం మే 15న చలో తిరుపతి : ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కార్యదర్శి షేక్ సుభాని

విశాలాంధ్ర-చిలకలూరి పేట: ఏఐవైఎఫ్ జాతీయ 17వ మహాసభలను జయప్రదం చేయాలని చిలకలూరిపేట సీపీఐ కార్యాలయంలో గోడపత్రాలు శు క్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ నిరుద్యోగ భృతి ఇవ్వకపోవడం, ఎన్నికల హామీలు అమలు చేయడంలో విఫలం చెందిందని తెలిపారు. సీఎం వలంటీర్ల ఉద్యో గాలు ఎక్కడ 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయం అనుభవం కలి గిన మీరే మాట ఇచ్చి మాట తప్పుతారా అని ప్రశ్నించారు. యువగళం పాదయాత్ర సమయంలో ఎన్నిక లకు ముందు చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్... నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రవ్యాప్తం గా ఉన్న అన్ని శాఖల ఖాళీలు పూర్తిగా భర్తీ చేస్తామని, అటుతర్వాత ఆరు నెలల్లో నిరుద్యోగ భృతి ఇస్తామంటూ తన మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను, హామీలను నేడు మరచి పోవడం బాధాకరమని అన్నారు. 29 రాష్ట్రాలలో ఎక్కడలేని నూతన జాతీయ విద్యా విధా నాన్ని ఆంధ్రప్రదేశ్లో రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పేద విద్యార్థులకు విద్య దూరమయ్యే -మిగతా 2 లో ...

ధాన్యం కొనుగోలులో తీవ్ర జాప్యం

అధికారులు నిర్లక్ష్యాన్ని విడనాడాలి : పి జమలయ్య

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విషయంలో తీవ్రమైన జాప్యం చేస్తుందని, రైతులు 20 రోజుల నుంచి పంట కోసి ఆరబెట్టుకున్నప్పటికీ కొనుగోలు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని, వెంటనే ప్రభుత్వం రంగంలో దిగి ఆరబెట్టిన ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పి.జమలయ్య, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్నీడి యల్లమందారావు, ఎన్టీఆర్ జిల్లా కౌలురైతుల సంఘం అధ్యక్షులు బుద్ది రమేష్ ,జిల్లా కౌలురైతుల సంఘ నాయకులు నిమ్మగడ్డ వాసు రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు. గురువారం ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలం, మూలపాడు గ్రామంలో పర్యటించి ధాన్యం అమ్ముకోవడం లో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. మూలపాడు గ్రామానికి చెందిన 25 మంది రైతులు గత 15 రోజుల నుంచి ధాన్యం ఆరబెట్టుకున్నారు. తేమశాతం17 లోపు ఉన్నప్పటికీ కొనుగోలు కేంద్రం అధికారులు ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. దీనివల్ల ప్రతిరోజు ధాన్యాన్ని ఆరబెట్టడం, కుప్పుపోయటం ,పట్టాలు వేయడం, పట్టాల అద్దె ఖర్చులు -మిగతా 2 లో ...

టూరిజం ప్యాకేజీలపై టూరిస్టులకు అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దే క్రమంలో పర్యటకులకు మదురాను భూతిని కల్పించే ప్రత్యేక ప్యాకేజీ లపై పర్యాటకులకు అవగాహన కల్పించటంతో పాటు గైడ్లు నియామకం, శిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టండి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ -మిగతా 2 లో ...

డివిజన్ కార్యాలయాల వద్దే

మస్టర్ వేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : మున్సిపల్ కార్మికులకు రోడ్లపై మస్టర్ వేయడానికి బదులు శానిటరీ కార్యాలయాల వద్దనే శానిటరీ సెక్రటరీల ద్వారా మస్టర్లు వేయించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) నగర ప్రధాన కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. గుంటూరు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కోట మాల్యాద్రి మాట్లాడుతూ ఆప్కాస్ కార్మికుల పదవీ విరమణ వయస్సును 62 సంవత్సరాలుగా -మిగతా 2 లో ...

పీఈటీలకు ఈవెంట్స్‌కు వెయిటేజ్ మార్కులు కలపాలి

-డీఎస్సీ అభ్యర్థుల వయో పరిమితి 47 ఏళ్లకు పెంచాలి
-అఖిల భారత యువజన సమాఖ్య డిమాండ్

విశాలాంధ్ర-విజయవాడ: మెగా డీఎస్సీలో వ్యాయామ ఉపాధ్యాయులకు ఈవెంట్స్ కు వెయిటేజ్ మార్కులు కలపాలని, డీఎస్సీ అభ్యర్థుల వయో పరిమితి 47 సంవత్సరాలకు పెంచాలనీ ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి జి ఈశ్వ రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్రబాబు, కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం విజయవాడ అలంకార్ సెంటరు ధర్నా చౌక్‌లో అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

కృష్ణాజిల్లాను అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలుపుదాం

ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి. వెంకటేశ్వర రావు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, వర్ల కుమార్ రాజా,కాగిత కృష్ణప్రసాద్, ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి, జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి వ్యవసాయం, ఉద్యాన శాఖ, మత్స్య శాఖ, జలవనరుల శాఖ ఎంజిఎన్ఆర్ఇజిఎస్ తదితర అంశాలపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం పెహల్గామ్ ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి సంతాప సూచికంగ 2 నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ పంటల భీమాపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. వాతావరణం అనుకూలించక పోతే రైతుకు మిగిలేది భీమా మాత్రమే అన్నారు.పశుభీమా క్లైమ్‌లు 95 శాతం పరిష్కరించడంపై హర్షం వ్యక్తం చేశారు.చెరువుల యాజమాన్య అసోసియేషన్ సభ్యులతో మాట్లాడి చెరువుల్లోని సీల్డ్ డ్రైన్‌ల్లోకి వదలకుండా చర్యలు తీసుకోవాలని, మత్స్య శాఖ అధికారులు స్థానిక శాసనసభ్యులకు తెలియకుండా గ్రామ సభలు నిర్వహించడం మంచిది కాదని, ప్రోటోకాల్ తృనిసరిగా పాటించాలని ఆదేశించారు. అభివృద్ధి పథంలో మొదటి స్థానంలో కృష్ణాజిల్లా నిలవడంపై అభినందనలు తెలిపారు. రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ గ్రామం, నియోజకవర్గం, జిల్లాల వారీగా అభివృద్ధి పథంలో పయనింపచేస్తూ ఓఎస్‌డిపి పెరిగే విధంగా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ గన్నవరం నుంచి హనుమాన్ జంక్షన్ వరకు రోడ్ల ఇరువైపులా పచ్చదనం పెంచేలా చర్యలు తీసుకోవాలని, జిల్లాకు పలు రకాల పరిశ్రమలు రానున్నాయని, అవి నెలకొల్పుటకు అధికారులు తమ వంతు సహకారం అందించాలన్నారు. బుడమేరు నది మరోసారి పొంగి ప్రమాదం సంభవించకుండా, గట్లను పటిష్ట పరిచే చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరారు. జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ మాట్లాడుతూ ఈ సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు పరిశుభ్రమైన మంచినీరు అందించాలని సూచించారు. ధాన్యం సేకరించే మిల్లుల్లో డ్రైయర్లు ఏర్పాటు చేసే విధంగా, రైతులకు సబ్సిడీపై డ్రైయర్లు అందించాలని మంత్రుల దృష్టికి తీసుకొచ్చారు. రైతాంగా ఆయిల్ ఫామ్ సాగుకు మొగ్గు చూపే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఇకపై జిల్లాలో ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అవగాహన కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్ఓ కే. చంద్రశేఖర రావు, సిపిఓ గణేష్ కృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

అవకాశాలు లేకపోలేదని, నేషనల్ భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయి మెంట్ గ్యారెంటీ యాక్ట్ (బెంగా) చట్టాన్ని అమలు చేయా లని కోరారు. అమరావతి రాజధాని ప్రాంతాన్ని ఫ్రీజోన్గా ప్రకటించి,26 జిల్లాలకు చెందిన నిరుద్యోగులకు ఉద్యోగాల్లో అవకాశం కల్పిస్తూ నోటిఫికేషన్ విడుదల చేయాలని, కడపలో స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. మే 15 నుంచి 18 వరకు తిరుపతిలో 17వ జాతీయ మహాసభలు జరుగుతాయన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీతో పాటు వివిధ అంశాలపై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి మల్లికార్జున్,రవి,వెంకటేష్, తదితరుల పాల్గొన్నారు.

టూరిస్టులకు అవగాహన కల్పించాలి

అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ గురువారం టూరిజం ప్యాకేజీలపై పర్యాటక, ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు, భాగస్వామ్య పక్షాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యాటక ప్యాకేజీలపై ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ప్యాకేజీల కింద వీలయ్యే ప్రాంతాలు, ప్యాకేజీల ధరలు, పర్యాటకులకు కల్పించే సౌకర్యాలు ముద్రించిన కపత్రాల్లో మార్పులు, చేర్పులపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోటళ్లు, ట్రావెల్ తదితర వి భాగాల అసోసియేషన్లతో పాటు వివిధ భాగస్వామ్య పక్షాలతో పలు దఫాల్లో సమావేశాలు నిర్వహించి రూపొందించిన పర్యాటక ప్యాకేజీలపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఇందుకు అవసరమైన ప్రచార సామాగ్రిని సిద్ధం చేయాలని, చారిత్రక, సాంస్కృతిక, అధ్యాత్మిక పర్యాటక ప్రదేశాల విశిష్టతను పర్యాటకులకు వివరించేందుకు వీలుగా గైడ్లను గుర్తించాలని, త్వరితగతిన వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పర్యాటక అధికారి ఏ. శిల్ప, ఏపీటీడీసీ సీఆర్వో సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో తీవ్ర జాప్యం

తడిసి భారమవుతుందన్నారు. కొనుగోలు అధికారులు ఇంతవరకు సంచులు ఇవ్వడంలోను, కాటా వేసే విషయంలో, లారీ పంపటంలోనూ మిల్లుల కుతోలే విషయంలో ప్రారంభం నుండి అనేక ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ఇదేమని రైతులు గట్టిగా అడిగితే మిల్లులకు బ్యాంక్ గ్యారెంటీలు అయిపోయాయని ,ధాన్యం ముక్కవుతుందని మిల్లర్స్ ఒప్పుకోవటం లేదని కుంటి సాకులు చెబుతూ దాటవేస్తున్నారు. మూలపాడులో ధాన్యం పండించిన రైతులందరూ ఎక్కువమంది కౌలు రైతులే. వీళ్లకు గుర్తింపు కార్డులు లేవు. బ్యాంకులో పంట రుణాలు ఇవ్వలేదు. రైతు మహిళలు పుస్తెలు తాకట్టుపెట్టి అప్పులు తీసుకొచ్చి ధాన్యం పండించారు. తీరా అమ్ముకునే సమయానికి మిల్లర్స్ ,ధాన్యం కొనుగోలు కేంద్రంలో అధికారులు కుమ్మక్కై అతి తక్కువ రేటుకు మాట్లాడుకొని రైతుల కష్టార్జితంగా దోచుకు తింటున్నారన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని రైతుల పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయాలని, రైతులందరికీ తక్షణమే సంచులు అందజేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం హమాలీ ఖర్చులు, కాటా కూలి కింద పది రూపాయలు మాత్రమే ఇస్తుందని దీంతో హమాలీలు కాటా వేయటానికి గాని లోడ్ చేయడానికి గాని ముందుకు రావడం లేదన్నారు రైతే 41 కేజీల టిక్కీ 21రూపాయలు చెల్లించి లోడ్ చేయిస్తున్నారన్నారు. లారీ లోడ్ అయిన తర్వాత మిల్లర్ దగ్గరకు తీసుకెళ్తే బీజీలు లేవని రోజుల తరబడి వాహనాలను నిలబెడతున్నరన్నారు. దీనివల్ల ప్రభుత్వం ఇచ్చే టన్నుకు రూ. 300 బదులు 600 నుంచి 700 రూపాయలు తీసుకుంటున్నారని ఈ భారం అంతా రైతుల భరించుకోవాల్సి వస్తుందన్నారు. ఇదంతా తడిసి మోపిడు అవుతుందని రైతులు వాపోతున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే కాటా కూలీ, హమాలీ ఖర్చులు చెల్లించాలని, ట్రాన్స్పోర్ట్ చార్జీలు కూడా రైతు మీద భారం పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. నిర్లక్ష్యానికి ,జాప్యానికి కారణమైన కొనుగోలు కేంద్రంలో ఉన్న అధికారులపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రంలోని అధికారులు మిల్లర్లు చెప్పినట్టు నడుచుకుంటున్నారు తప్ప ప్రభుత్వం అధికారులు చెప్పినట్టు నడుచుకోవడం లేదని అన్నారు. వ్యవసాయ అధికారులు, కొనుగోలు కేంద్రంలో అధికారులు, ట్రాన్స్పోర్ట్ ఇన్చార్జీలు, మిల్లుల దగ్గర ఉన్న కస్టోడియన్ ఆఫీసర్ల మధ్య సమన్వయ లేక పోవడంతో రైతులు అనేక ఇబ్బంది పడుతున్నారు.

రోజుల తరబడి మిల్లుల దగ్గర ఉన్న లారీలో ఉన్న ధాన్యాన్ని దించుకోకుండా మిల్లర్లు రైతులతో మాట్లాడి ఫోన్ పేలో డబ్బులు కొడితేనే మీ ధాన్యం దించుకుంటామని చెబుతూ అక్రమంగాలకు, అన్యాయాలకు అవినీతికి పాల్పడుతున్నారని ఇటువంటి వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెడ్డి నాయుడు మిల్లును పెనుగంచిప్రోల్లో ఉన్న రైస్ మిల్లును బ్లాక్ లిస్టు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

డివిజన్ కార్యాలయాల వద్దే మస్టర్ వేయాలి

కొనసాగించాలని లేనిపక్షంలో వారి పిల్లలకు ఉద్యోగం ఇచ్చి వారికి పెన్షన్, గ్రాడ్యుటీలను ఇవ్వాలని కోరారు. పర్మినెంట్ కార్మికులకు పెండింగ్ పీఆర్సీ ఇంక్రిమెంట్లు వెంటనే చేయించాలని, పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్ సొమ్మును వెంటనే చెల్లించాలన్నారు. బకాయి ఉన్న సబ్బులు, చెప్పులు, టవల్స్, నూనెలు, బట్టలు, కుట్టుకూలి వెంటనే ఇవ్వాలని, బదిలీ కార్మికులను పూర్తిస్థాయి వర్కర్లుగా ఆప్కాస్‌లో కొనసాగించాలని డిమాండ్ చేశారు. నగర జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని, విధుల్లో ఉండి చనిపోయిన వారి స్థానంలో వారి పిల్లలకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఏఐటీయూసీ నగర అధ్యక్షులు రావుల అంజిబాబు మాట్లాడుతూ నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ట్రాక్టర్ వర్కర్స్ ఇద్దరికి బదులుగా ఐదుగురిని నియమించి వర్కర్లపై పనిభారం తగ్గించాలని కోరారు. ఆప్కాస్‌ను రద్దు చేసే ఆలోచనను విరమించు కొని ప్రభుత్వ ఆధీనంలో నిర్వహించి కార్మికులను ఆదుకోవాలని అన్నారు. అనంతరం ఏసీ ఓబులేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు చినిపోతుల వెంకటరావు, గౌరవ అధ్యక్షులు అంతరాజు రవిశంకర్, సహాయ కార్యదర్శి బట్టు సద్గుణ రావు, కోశాధికారి కోటి వీరాంజనేయులు, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి చల్లా మరియదాస్, శివయ్య, జేసుదాస్, శాంసన్, తిరుమల, బాలమ్మ, లక్ష్మి, భూలక్ష్మి, సామ్రాజ్యం, దీవెన కుమార్, రమేష్, ఏసురత్నం, కిరణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ హెల్త్ ప్రొవైడర్స్ సమస్యలు పరిష్కరించాలి

-ఎపిఎంసిఎ రాష్ట్ర కార్యదర్శి సందీప్ కుమార్

విశాలాంధ్ర-విజయవాడ: నేషనల్ హెల్త్ మిషన్ కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతు ఆంధ్రప్రదేశ్ మిడి లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ ఆసోసియేషన్(ఎపిఎంసిఎ)ఆధ్వర్యంలో విజయవాడ ధర్న చౌక్ లో నిరసన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎంసిఎ రాష్ట్ర కార్యదర్శి సందీప్ కుమార్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ లోని ఎన్ హెచ్ ఎం కింద సిహెచ్ఓలుగా పనిచేస్తున్న రెండేళ్లుగా జీతభత్యాల విషయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నామని అన్నారు., దీనికి సమబంధించి మా న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరసన కార్యక్రమం లో భాగంగా ఆరు సంవత్సరాలు దాటిన సిహెచ్ ఓ లను క్రమబద్ధీకరించాలని అన్నారు, ప్రతి నెల శాలరీ తో పాటు ఇన్సెంటివ్ ఇవ్వాలి, ప్రతి సంవత్సరం 5% ఇంక్రిమెంట్ ఇవ్వాలని కోరారు ఆర్థికమైన మరియు ఆర్థికేతర సమస్యలను తీర్చే విధంగా హామీ ఇవ్వాలన్నారు. క్లినిక్ అద్దె బకాయిలను వెంటనే చెల్లించి క్రమబద్ధీకరించాల న్నారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం ఉద్యోగ భద్రత కల్పిం చాలి. ఈ డిమాండ్ లను తీర్చే వరకు మేము శాంతియుతమైన నిరసనలు కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎపిఎంసిఎ రాష్ట్ర అధ్యక్షులు నిరంజన్, స్టేట్ కో ఆర్డినేటర్ వినోద్ కుమార్ నాయక్ , రాష్ట్ర నలుమూలలా నుండి పెద్ద ఎత్తున కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్లు, హెల్త్ ప్రొవైడర్స్ పాల్గొన్నారు.

పీఈటీలకు ఈవెంట్స్‌కు వెయిటేజ్ మార్కులు కలపాలి

నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య, రాజేంద్ర బాబు,ఆంధ్ర ప్రదేశ్ వ్యాయామ విద్య పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవేంద్ర లు మాట్లాడుతూ రాష్ట్రంలో 30 వేలకు పైగా ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి ప్రకటించి నేడు కేవలం 16,347 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగులను తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో స్పెషల్ డీఎస్సీ గురించి రాష్ట్ర ప్రభుత్వం ఊసే ఎత్తడం లేదని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు దృష్టి సారించాలని కోరారు.జిల్లాకు ఒకే పేపర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత, ఆరు సంవత్సరాలలో నోటిఫికేషన్ విడుదల కాలేదని అభ్యర్థుల భవిష్యత్ దృష్టిలో ఉంచుకుని వయో పరిమితి 47 సంవత్సరాలకు పెంచాలని కోరారు.రెగ్యులర్ నోటిఫికేషన్ లేనందున అభ్యర్థులకు వయోపరిమితి సడలింపు పై రాష్ట్ర ప్రభుత్వం పునర్ ఆలోచించాలని కోరారు. పీఈటీ పోస్టుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ అభ్యర్థులకు పదవ తరగతి ఇంటర్మీడియట్ లలో 50శాతం పాస్ పర్సంటేజ్ ఉండాలి అనేటువంటి నిబంధన కారణంగా వేలదిమంది అభ్యర్థులు నష్టపోతున్నారని నిబంధనను సరళించాలన్నారు. ప్రభుత్వంలో డీ.ఎస్.సి లో వ్యాయామ ఉపాధ్యాయులకు ఈవెంట్స్ కు 30శాతం వెయిటేజ్ మార్కులు కల్పించి వ్యాయామ విద్యలో విద్యలో క్రీడాకారులు ప్రాంతం కల్పించిన విధంగా నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగ పోరాట జెఏసి కన్వీనర్ లంకా గోవిందరాజులు,నరసింహులు, వెంకటేశ్వర్లు,మధు. చెల్లయ్య, వెంకట్,సుధాకర్, గంట మమత తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం : యార్లగడ్డ

విశాలాంధ్ర గన్నవరం : గన్నవరం నియోజకవర్గం లోని గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. ఉంగుటూరు మండలం ఇందుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్ ను గురువారం రాత్రి ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా పదవతరగతి లో జిల్లా ఫస్ట్ సాధించిన దుర్గ యశ్వంత్(591), ద్వితీయస్థానం సాధించిన నాగేంద్ర (589)లతోపాటు 504 మార్కులు పైన సాధించిన 10 మంది ఇందుపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం గ్రామసభ నిర్వహించి ప్రజాసమస్యలు అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్లు నిర్మించాలని స్థానికుల వినతి కి సానుకూలంగా స్పందించిన యార్లగడ్డ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. తానుఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తానని హామీ ఇచ్చారు. మరో సంవత్సర కాలంలో నియోజకవర్గంలో 15వేల మందికి ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తామన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు.

యాత్రికులపై దాడిని ఖండిస్తూ సీపీఐ కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర-తిరువూరు: కాశ్మీర్‌లోని పహల్గావ్ ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ బుధవారం సీపీఐ తిరువూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సుంకర వీరభద్రరావు భవనం (సీపీఐ కార్యాలయం) నుండి చీరాల సెంటర్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లోని పహల్గావ్‌లో ఉగ్రవాదులు విచక్షణ రహితంగా కాల్పులు జరిపి పర్యాటకులను చంపడాన్ని పిరికి పందాగా అభివర్ణించారు. కేవలం భారత పర్యటకులను లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులు దాడి చేయడం హేయం అన్నారు. భారతదేశంలో మతోన్మాదాన్ని ప్రేరేపించటానికి చేసే కుట్ర అని అన్నారు. హిందూ ముస్లింల మధ్య గొడవలు సృష్టించడానికి ఉగ్రవాదులు దాడులకు పాల్పడడం హేయంగా ఉందని అన్నారు. భారత దేశంలో కొందరు హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారు అన్నారు. ఉగ్రవాదులు మతపిచ్చు పట్టి పర్యాటకులను ఉర్దూలో ఉన్న పదాలు చదవాలంటే చదవలేని వారిని కాల్చి చంపడం హేయం అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘు రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్.కె నాగుల్‌మీరా కార్యక్రమంలో పాల్గొని నమస్కరుల దాడిని ఖండిస్తూ ఉగ్రవాదు దాడిలో మరణించిన వారికి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, రంగస్థలం నాయకులు రామారావు, ప్రసాదు, మాదాసు ప్రసాద్, ఎస్.కె ఫారూఖ్, పల్లపు మురళి, ఎస్.కె నాగోల్, నరసింహారావు, నవీను, ఆటో యూనియన్ ఉదయ్, రామకృష్ణ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ అంతిమయాత్ర

విశాలాంధ్ర-పామర్రు : వైసీపీ సీనియర్.నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఏరువ కోటిరెడ్డి బుధవారం విద్యుత్ షాక్ కి గురై మరణించారు. గురువారం పామర్రు లో జరిగిన అంత్యక్రియల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని), ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యేకైలేఅనిల్ కుమార్ పాల్గొని ఒక సీనియర్ నేతనుకోల్పోవడం పార్టీకి తీరని లోటని నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన అంతిమయాత్రలో పాల్గొన్నారు.

తమ్ముడు హతం

విశాలాంధ్ర-వత్సవాయి: కుటుంబ కలహాలు నేపథ్యంలో అన్న చేతిలో తమ్ముడు హతమైన ఘటన మండలంలోని కాకరవాయి గ్రామంలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల మేరకు బెజ్జం ముక్కటి భాగ్యమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. సోదరులైన కొండా, శ్రీనివాస్ పక్క పక్కనే ఉండేవారు. అన్నదమ్ములైన కొండా, అర్జునులకు తరచూ వివాదాలు జరుగుతూ ఉండేవి. ఈ నేపథ్యంలో అన్నదమ్ముల మధ్య జరిగిన తీవ్ర ఘర్షణలో అర్జున్ తలపై క్రికెట్ స్టేప్‌తో కొండ దాడి చేయగా తీవ్రగాయాలు పాలైన అర్జున్ (40) జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుంటే మార్గమధ్యలోను మృతి చెందాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ ఉమామహేశ్వర్రావు తెలిపారు.

అంతర్జాతీయ ఇంగ్లీషు భాషా దినోత్సవం

విశాలాంధ్ర - గుడివాడ : అంతర్జాతీయ ఇంగ్లీష్ భాషా దినోత్సవము సందర్భముగా స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో జరిగిన కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.జె.స్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తమ డిగ్రీతో పాటుగా స్పోకెన్ ఇంగ్లీష్ లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవడము ద్వారా ఉపాధికి గ్యారెంటీ లభిస్తుందని తద్వారా విదేశాలలో ఉన్నతమైన ఉద్యోగఅవకాశాలు పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో కళాశాల పాలక వర్గ అధ్యక్షులు ఎల్.ఆర్.కే. ప్రసాద్, సెక్రటరీ అండ్ కరస్పాండెంటు కె.యస్.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ, ఇంగ్లీషు అధ్యాపకులు, సి.హెచ్.ప్రకాష్, ఎ.సూకీలా మరియు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

పామర్రులో కొవ్వొత్తుల ప్రదర్శన

విశాలాంధ్ర-పామర్రు : పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిలో మృతి చెందిన భారత పౌరులకు కొవ్వొత్తులతో సంతాపం తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన పామర్రులో 3 రోజులపాటు కార్యక్రమాల నిర్వహణలో భాగంగా గురువారం రాత్రి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు .ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ , కృష్ణా జిల్లా కార్యదర్శి కాకి ఝాన్సీ, మండల అధ్యక్షులు జి. గంగాధర్‌రావు(పామర్రు), ఎంపీటీసీ సభ్యులుకూనపరెడ్డి సుబ్బారావు, ఎస్ కృష్ణ సుమన్(పమిడిముక్కల) చలమలశెట్టి శ్రీనివాసరావు (మొవ్వ) , మేరుగుసురేష్.నాయకులు, మండల నాయకులు మండల కమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్యాటకులపై ఉగ్రదాడి హేయం

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : స్థానిక మచిలీపట్నం ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం వద్ద గురువారం పహల్గామ్ పర్యాటక ప్రాంతంలోఏ అమాయక పర్యాటకులపై జరిగిన హేయమైన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ నిరసన ప్రదర్శన చేపట్టామని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలిపింది. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ మచిలీపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి జి. కిషోర్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎల్ఐసి మచిలీపట్నం డివిజనల్ కార్యాలయం వద్ద నిర్వహించిన నిరసన ప్రదర్శన ఉద్దేశించి కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఈ హింసాత్మక ఘటనలో ఎల్ఐసి ఇండోర్ డివిజన్ బ్రాంచ్ మేనేజర్, ఎల్ఐసి ఏజెంట్ తో సహా 26 మంది అమాయక ప్రజల ప్రాణాలు పోయిన సంఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, బాధిత కుటుంబాల పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జి. కిషోర్ కుమార్, ఎల్. రాజశేఖర్, డి. వాసు, వై. స్వామినాథ్, క్లాస్ వన్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు ఇవి. రజనీకాంత్ పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణలో లోపముంటే సహించేదిలేదు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి లోపం ఉన్నా సహించేదిలేదని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సంబందిత అధికారులను ఆదేశించారు. కమిషనర్ నగర పర్యటనలో భాగంగా గురువారం స్థానిక వైవిఆర్ హాస్పిటల్ రోడ్, ఎమ్‌జి రోడ్, ఎయిర్‌ఫోర్ట్ కారిడార్, రామవరప్పాడు రింగ్ ప్రాంతాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వాహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్లు పి.సత్యకుమారి, పి.సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

కూటమి పార్టీల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక నెహ్రూ చౌక్ సెంటర్లో జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం ప్రాంతంలో జరిగినటువంటి ఉగ్రదాడికి నిరసనగా ఎన్‌డిఏ కూటమి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం బిజెపి కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ గాంధీ, కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్, గుడివాడ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ సురేంద్ర, బిజెపి పట్టణ అధ్యక్షులు మాచర్ల రామకృష్ణ, బిజెపి నాయకులు ఎర్ర పోతు అర్జున్, జనసేన పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-గుడివాడ : సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో ప్రజావేదికలో నియోజకవర్గానికి సంబంధించి ప్రజా సమస్యలు వినతి పత్రాలు, ఫిర్యాదులు స్వీకరించి అధికారులతో చర్చించి త్వరితగతిన సమస్యలు పరిష్కరిస్తారని ఒక ప్రకటనలో తెలిపారు.

శ్రీ చైతన్య అత్యుత్తమ ఫలితాలు

విశాలాంధ్ర-విజయవాడ: విద్యా సంవత్సరం 2024-25 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన 10వ తరగతి ఫలితాలలో శ్రీ చైతన్య ఇంటర్ నేషనల్ ఒలంపియాడ్ స్కూల్, గాయత్రి నగర్ విద్యార్థులు అత్యున్నత ఫలితాలను సాధించారు. శ్రీ చైతన్య విద్యా సంస్థల ఇజిఎం మద్దినేని మురళీ కృష్ణ అభినందన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆర్ఐ పద్మ మాట్లాడుతూ పరీక్ష రాసిన 33మంది విద్యార్థులలో 600 మార్కులకు గాను 592 మార్కులు సాధించిన ఎస్. లిఖిత రెడ్డిని మరియు 580కి పైగా మార్కులు సాధించిన 14మందిని మరియు ఉత్తీర్ణత 100% సాధించిన విద్యార్థులను వారి విజయానికి కృషి చేసిన తల్లిదండ్రులను మరియు ఉపాధ్యాయులను అభినందించారు. ప్రిన్సిపల్ యు.రజిత మాట్లాడుతూ "పట్టుదల, కృషి, సాధన ఉంటే ఏ విజయాన్ని సాధించవచ్చని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల పట్ల అభిమానాన్ని చాటుకుని వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సమావేశంలో ఐపిఎల్ ఇంఛార్జ్ గోవింద్,, డీన్ ఎ.రామకృష్ణ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **NAGA VENKATA LAKSHMI KIRAN JULURI,** Father of **Lakshmi Sohan Juluri** (Old Name), R/o. D.No. 4-48, Ramalayam Street, Bantumilli, Krishna District, A.P. 521324. I, Declare that I, have changed my Son Name as **SOHAN VEERANJANEYULU JULURI** (New Name). Hereafter my Son name is known and Called as **SOHAN VEERANJANEYULU JULURI** Only

భారతీయ స్టేట్‌బ్యాంక్

వాగు సెంటర్ బ్రాంచి (20714), చిట్టి నగర్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా, సెల్: 99498 03643

బంగారు నగలు బహిరంగ వేలం ప్రకటన

ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారు మా బ్యాంకులో బంగారు ఆభరణములు తాకట్టుపెట్టి గడువు తీరిననూ నోటీసులు పంపిననూ ఋణము తీర్చనందువలన ది.29-04-2025 మంగళవారం సాయంత్రం 4 గం॥లకు బ్యాంకు ఆవరణలో వేలం వేయుటకు నిర్ణయించడమైనది. వేలంలో పాటలో పాల్గొనదలచినవారు ది.29-04-2025 మంగళవారం సా॥ 4 గం॥లోపు రూ.10,000/- ధరావత్తు సొమ్ము చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చును. వేలం తేదీ మార్చుటకు గానీ, నిలుపుదల చేయుటకు గాని, రద్దు చేయుటకు గాని, బ్యాంక్ మేనేజర్ గారికి సర్వాధికారము కలదు. వేలం తరువాత ఇంకనూ బాకీ తీరనియెడల ఈ క్రింది తెలుపడిన వారిపై కోర్టు ద్వారా చర్యతీసుకొనబడును.

క్ర సం.	ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు / చిరునామా	స్థూల బరువు గ్రాములలో గ్రాస్
1	43102996186	శ్రీమతి కె. రమాదేవి, చిట్టినగర్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా	207.7

తేది: 24-04-2025
ప్రదేశం: వాగు సెంటర్

సం/- బ్రాంచి మేనేజర్, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా
వాగు సెంటర్ బ్రాంచి, సెల్: 9949803643

ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ డా.జి.లక్ష్మీశ పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల ప్రకారం సాధారణ తనిఖీల్లో భాగంగా గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ గోదామును గురువారం కలెక్టర్, అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం(ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్ గోదామును ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను అందించడం జరుగుతోందన్నారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ చంద్రమౌళి పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి

విశాలాంధ్ర-ఏ కొండూరు : చీమలపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని కోపరేటివ్ బ్యాంక్ బజార్ డ్రైనేజ్ లేక మురుగు నీరు అంత రోడ్డు పైకి వచ్చి తీవ్ర దుర్గంధం వెద జల్లుతుందని టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు బెజవాడ శంకర్ అన్నారు. బుధవారం ఆయన సచివాలయంలో డ్రైనేజ్ నిర్మాణం వెనువెంటనే చేపట్టాలని డిజిటల్ అసిస్టెంట్ గోపాల్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లుగా డ్రైనేజీ నిర్మాణం కోసం వినతి పత్రాలు ఇస్తున్నా.. కనీసం అధికారులలో స్పందన కనిపించడం లేదని ఆయన అన్నారు. మురుగునీటితో తీవ్రమైన అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు. తక్షణమే మండల పరిషత్ అభివృద్ధి అధికారి సమస్యను పరిగణలోకి తీసుకొని డ్రైనేజీ నిర్మాణం తర్వాత గిన చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి భాస్కరరావు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రమ శిక్షణ అవసరం

విశాలాంధ్ర -పమిడి ముక్కల: విద్యార్థులకు చదువుతో క్రమశిక్షణ చాలా అవసరమని దీనికి తల్లిదండ్రులు ప్రోత్సాహం ఉండాలని సర్పంచ్ రత్నం దిలీప్ అన్నారు. బుధవారం రాత్రి వేల్పూరు ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం జరిగింది.ఈ సందర్భంగా సభకు ప్రధానోపాధ్యాయులు జి.నానిబాబు అధ్యక్షత వహించి పాఠశాల అభివృద్ధి గురించి వివరించారు.విద్యార్థులకు బహుమతులు అందజేశారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఎం.సి.చైర్మన్ కవిత వైస్ ఎంపిపి కొడమంచిలి మహేష్ సిఆర్పి పి.రవితేజ తదితరులు పాల్గొన్నారు.

పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండల మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, కూచిపూడివాసవి క్లబ్ వనిత క్లబ్ పాలకమండలిల సంయుక్త ఆధ్వర్యంలో పహల్గాం ఉగ్రవాదుల చర్యలకు నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాదుల దాడిలోఅసువులుబాసిన26 మంది పర్యాటకుల ఆత్మ శాంతికి గురువారం రాత్రి నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలోఉగ్రవాదులచర్యలను తీవ్రంగా ఖండించారు.కూచిపూడి సెంటర్లో నిర్వహించిన ర్యాలీ అనంతరంనాలుగురోడ్ల కూడలిలో గల ట్రాఫిక్ ఐలాండ్ వద్ద దేశ ఐక్యతకు సమగ్రతకు తీవ్రవాద నిర్మూలనకు మన దేశంకోసం దేశ సమగ్రతకు రక్షణకు పాటుపడుతున్నభారతదేశ మిలటరీసిపాయిలకువెన్నంటి నిలబడదామనిప్రతిజ్ఞచేశారుఈకార్యక్రమానికి మానవతా స్వచ్ఛంద సంస్థ పాలకమండలి సభ్యులు వాసవిక్లబ్,వనితా క్లబ్ సభ్యులతోపాటు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని సంఘీభావం తెలిపారు.

చేనేతలకు కార్మికులకు అండగా ఉంటాం : ఆనంద ప్రసాద్

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామానికి చెందిన పేరిశెట్టి పైడేశ్వరావు, బూసం పురుషోత్తం అనే ఇద్దరు వ్యక్తులకు సంబంధించిన ఇళ్లలో పది రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు చేనేత పరికరాలకు, చేనేత ముడిసరుకులకు నిప్పు పెట్టారు. మరలా ఆ ఇద్దరితోపాటు ఇంకొక ఆరుగురు మొత్తం తొమ్మిది మందికి చెందిన చేనేతకు సంబంధించిన పరికరాలకు, ముడిసరుకులకు, నూలుకు మంగళవారం అర్ధరాత్రి నిప్పు పెట్టారు. దీంతో గ్రామంలో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఇది తెలుసుకున్న చేనేత నాయకులు గురువారం కప్పలదొడ్డి గ్రామాన్ని సందర్శించి సంఘటన జరిగిన ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు బందారు ఆనందప్రసాద్ మాట్లాడుతూ చేనేత సామాజికవర్గానికి చెందిన ఇళ్లల్లో ఇలాంటి సంఘటనలు జరగడం ఆందోళనకరమని, ఈ విషయమై సమగ్ర విచారణ చేసి దోషులను వెంటనే శిక్షించాలని కోరారు. బాధితులు ఆందోళన చెందవద్దని మీకు అన్ని రకాలుగా అండగా ఉంటామని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పడవల మోహన్ త్రినాథ్ మాట్లాడుతూ ఈ సంఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు నష్టపరిహారం ఇప్పించి బాధితులను ఆదుకోవాల్సిందిగా కోరారు. ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా చూడాలని ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో కప్పలదొడ్డి సర్పంచ్ యక్కల నాగరాజు పోలవరానికి మాజీ సర్పంచ్ కారుపర్తి మల్లి, పిచ్చుక ఫణికుమార్ (అధ్యక్షులు- ఏఐడబ్ల్యూవైఎఫ్ కృష్ణాజిల్లా శాఖ), ఆకురాతి జనార్దన్ (ప్రధానకార్యదర్శి-ఏఐడబ్ల్యూవైఎఫ్, కృష్ణాజిల్లా శాఖ), తాళ్ళ బాలాజీ (కోశాధికారి) బళ్ల సాంబశివరావు (కార్యవర్గసభ్యులు-ఏఐడబ్ల్యూవైఎఫ్ కృష్ణాజిల్లా శాఖ) ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ సభ్యులు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పేదల వైద్యానికి మొదటి ప్రాధాన్యత : ఎమ్మెల్యే మండలి

విశాలాంధ్ర అవనిగడ్డ: కూటమి ప్రభుత్వం పేదల వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం అవనిగడ్డలోని తమ కార్యాలయంలో సీఎం సహాయ నిధితో నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన 34 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.20,86,077 సహాయాన్ని చెక్కుల రూపంలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు 259 మందికి రూ.కోటి 89 లక్షల 35 వేల 302లు సీఎంఆర్ఎఫ్ సహాయం అందచేసినట్లు వివరించారు.

పంచాయతీరాజ్ దినోత్సవం

విశాలాంధ్ర-ఘంటసాల: ఘంటసాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి డి సుబ్బారావు ఆధ్వర్యంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు వేమూరి రజిని కుమారి అధ్యక్షతన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రజిని కుమారి మాట్లాడుతూ పల్లెలే పట్టణాలకు పట్టుకొమ్మలని, ప్రతి ఒక్కరూ ఆ దిశగా పయనిస్తే గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుందన్నారు మండలంలోని ఎంపీటీసీలకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతిపిత గాంధీ మహాత్ముని చిత్రపటాలకు పూలదండలు వేసి ఘన నివాళులర్పించారు. పరిపాలన అధికారి శ్రీనివాస్ చంద్ ఈ, ఒ పి ఆర్ డి కే. వెంకటేశ్వరరావు, మండల పరిషత్ సిబ్బంది ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

ప్రైవేట్ పాఠశాలల్లో నూరు శాతం సాధించిన వేదిక్ శ్రీ మేధాపాఠశాల

విశాలాంధ్ర, కూచిపూడి: ఈఏడాది మార్చి నెలలో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో కూచిపూడి వేదిక్ శ్రీ మేధా ఇంగ్లీష్ మీడియం పాఠశాల నూరు శాతం ఉత్తీర్ణత సాధించింది. ఆ పాఠశాలలో 8 మందికి 8 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాశాఖ అధికారులు శివ శంకర రావు, కే శ్రీ లక్ష్మీ ప్రకటించారు. ఈపాఠశాల గత విద్యా సంవత్సరం కూడా నూరు శాతం ఉత్తీర్ణత సాధించిందని ఆ కరస్పాండెంట్ ఏలేశ్వరం రాధిక సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. అలాగే నిడుమోలు జే.ఎఫ్.డి పబ్లిక్ స్కూల్లో నలుగురికి నలుగురు పాసై నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. మొవ్వ హోలీ స్పిరిట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 71 మందికి 70 మంది పాసై 98.59 శాతం, కోసూరు వినయ శ్రీ సన్.ఫ్లవర్ హైస్కూల్ 38 మందికి 35 మంది పాసై 92.11%, కాజ గుడ్ షెఫర్డ్ హైస్కూల్ 19 మందికి 18 మంది పాసై 94.74 శాతం సాధించాయి. కాగా ప్రైవేట్ పాఠశాలల్లో మండల స్థాయిలో వరుసగామొదటి మూడు స్థానాలను హోలీస్పిరిట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులుఅన్విత జోయ్ 591, పి వెంకట సాయి యశ్వంత్ 588, డి హర్షస్విత 584 మార్కులతో సాధించుకున్నారు. కోసూరు వినయ్ శ్రీ సన్‌ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థి వక్కలగడ్డతేజస్విని582 మార్కులు,కూచిపూడి వేదిక్.శ్రీమేధా ఉన్నత పాఠశాలలో 564 మార్కులతో పి అనిల్ కుమార్, కాజ గుడ్ షెఫర్డ్ హై స్కూల్ విద్యార్థి యు.మణికుమార్ 551 మార్కులు, నిడుమోలు జే ఎఫ్ డి పబ్లిక్ స్కూల్ విద్యార్థివాసిపల్లివర్షిని 551 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : అగ్ని ప్రమాద నివారణపై ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలి వీఎంసి ఫైర్ ఆఫీసర్స్ తెలిపారు. నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాల నివారణకు గురువారం స్థానిక కాంధారి రోడ్‌లోని ఆహా షాపింగ్ మాల్, మొఘలరాజపురంలోని రస్టెడ్ స్పూన్ రెస్టారెంట్, పీవీపీ మాల్ ఎదురుగా ఉన్న చెన్నుపాటి పెట్రోల్ బంక్‌లను ఆకస్మిక తనిఖీ చేశారు. అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజా, ఎన్టీఆర్ కాంప్లెక్స్ వ్యాపారస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ దినోత్సవం

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం పంచాయతీరాజ్ దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎందరో మహానుభావుల ఆలోచన, గాంధీజీ కన్నకలైన గ్రామస్వరాజ్యం ఏప్రిల్ 24న అమలులోకి రావటంతో వేడుకలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, పంచాయతీ కార్యదర్శి కేవీ సోమేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ ఏ కళ్యాణి,మొవ్వ సచివాలయం-1 గ్రేడ్ ఫైవ్ కార్యదర్శిగా కూడా కొనసాగుతున్న వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ఏ నాగ మహేష్, గ్రామస్తులు మండవ కోటేశ్వరరావు,, జె. బాబూరావు, అంగన్వాడీ కార్యకర్త ఎన్ గోపి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో శ్రీచైతన్య సత్తా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పదో తరగతి ఫలితాల్లో స్థానిక బుర్రిపాలెం రోడ్డులో ఉన్న శ్రీచైతన్య పాఠశాల 596/600 మార్కులు సాధించి పట్టణంలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుందని పాఠశాల ఆర్ఐ అప్పాజీ పేర్కొన్నారు. గురువారం పాఠశాలలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య పాఠశాల ఏజీఎం అంజయ్య, కో-ఆర్డినేటర్ గోపీ, డీన్ అశోక్, ఉపాధ్యాయ బృందం పాల్గొని టపాసుల మోతలతో మిఠాయిలు పంచి పుష్పగుచ్ఛాలతో విద్యార్థినీ విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీపతి తమ పాఠశాల విద్యార్థి కమాదుల రుక్మిణి 596 మార్కులు, 590కిపైగా 12 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు.

సన్ షైన్ కార్ గ్యారేజ్ ప్రారంభం

విశాలాంధ్ర-మంగళగిరి : పెద్దవడ్లపూడి గ్రామంలో నూతన సన్ షైన్ కార్ గ్యారేజ్‌ను మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ ప్రారంభించారు. కార్ గ్యారేజీతో పాటు కారు వాషింగ్ కూడా చేయబడుతుం దని నిర్వహకులు తెలిపారు. అలాగే అనుభవం కలిగిన కారు మెకానికులతో అన్ని కార్లను రిపేరు కూడా చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ సుల్తాన్, షేక్ బషీద్, ఎండీ కరిముల్లా, షేక్ సర్దార్, అన్నే సుబ్బారావు, బొర్రా శ్రీకాంత్, షేక్ మస్తాన్, సుధాకర్, షేక్ మీరా తదితరులు పాల్గొన్నారు.

కోటేశ్వరరావుకు ఘన సన్మానం

విశాలాంధ్ర-మంగళగిరి : పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరి స్వామి వార్ల దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన భోగి కోటేశ్వరావును మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ ఘనంగా సత్కరించారు. శివాలయం ట్రస్ట్ బోర్డు చైర్మన్‌తో పాటు ప్రమాణ స్వీకారం చేసిన ఎనిమిది మంది సభ్యులకు కూడా జవ్వాది కిరణ్ చంద్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉగ్రవాద దాడులకు వ్యతిరేకంగా క్రీడాకారుల నిరసన

విశాలాంధ్ర-తాడేపల్లి: కాశ్మీర్లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా గురువారం క్రీడాకారులు నిరసన తెలియజేశారు. రాజధాని ముఖద్వారమైన ఉండవల్లి గ్రామంలోని దేవుడి మాన్యం గ్రౌండ్‌లో జరుగుతున్న ఉండవల్లి క్రికెట్ లీగ్ పోటీలు వద్ద క్రీడాకారులు కొవ్వత్తులు వెలిగించి నిరసన తెలి పారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు జొన్న రాజేష్ మాట్లాడుతూ ఉగ్ర చర్యలను తీవ్రంగా ఖండించారు. ఈ దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. దాడుల్లో మృతి చెందిన వారికి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో క్రీడా పోటీల ఆర్గనైజింగ్ సభ్యులు దేవర జయరాం, జూపల్లి నవీన్, బొజ్జగాని నాగార్జున, అరుణ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహిస్తా.. : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: మహిళా నాయకత్వాన్ని పెంచి, వారిని రాజకీయంగా ప్రోత్సహిస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామినిచ్చారు. గురువారం పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో మహిళా నేతలతో ఎమ్మెల్యే మాధవి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలని అడిగి సమస్యలు తెలుసుకున్నారు. డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని, చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. ప్రధానంగా శానిటేషన్ సమస్య అధికంగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి మహిళలు తెచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించటం మహిళల పాత్ర కీలకమన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగటానికి చంద్రబాబు నాయుడు ఎంతో సహకరించారని అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో మహిళా నాయకత్వం పెరగాలని, మహిళలు కూడా క్రియాశీలక రాజకీయాలలో చురుకైన పాత్ర పోషించాలని, దీనికి తానూ సంపూర్ణ సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మానం పద్మ శ్రీ, తేలుకుట్ల హనుమాయమ్మ, అడకా పద్మావతి, శ్రీవల్లి, దాసరి జ్యోతి, చెంబేటి మణికుమారి, లాం నవమి, గంటా మౌళిక తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

పశ్చిమ నియోజకవర్గమునకు చెందిన పలువురు పేదలు పలు ఆసుపత్రులలో వివిధ రకాల చికిత్సలు పొందిన వారికి ఎమ్మెల్యే మాధవి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు అయిన చెక్కులను లబ్ధిదారులకు గురువారం పంపిణీ చేశారు.

పేద విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ అభినందనీయం : భాష్యం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: పేద విద్యార్థులకు అందుబాటులో కంప్యూటర్ శిక్షణ తరగతులు నిర్వహించటం అభినందనీయమని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ ప్రశంసించారు. గురువారం గుజ్జనగుండ్ల వాకింగ్ ట్రాక్ పక్కన గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జరుగుతున్న కంప్యూటర్ శిక్షణా కేంద్రాన్ని భాష్యం రామకృష్ణ, ప్రముఖ వైద్యులు నిమ్మల శేషయ్య ప్రారంభించారు. రామకృష్ణ మాట్లాడుతూ మంచి ఉద్దేశంతో, అతి తక్కువ ఫీజుతో గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం కంప్యూటర్ శిక్షణ అందించటం అభినందనీయం అన్నారు. విద్యార్థులు ఈ శిక్షణను వినియోగించుకొని సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాలని అన్నారు. విజ్ఞాన కేంద్రానికి అన్ని రకాలుగా అండగా ఉంటానన్నారు. డాక్టర్ శేషయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాల సమస్యలపై తన సాహిత్యం ద్వారా పోరాడిన గుర్రం జాషువా పేరుతో విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేసి కంప్యూటర్ శిక్షణ ఇవ్వటం అభినందనీయం అన్నారు. ఈ సంకల్పానికి తన వంతు సహకారం ఉంటుంది అన్నారు. జాషువా విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు కె నళినీకాంత్ మాట్లాడుతూ 365 రోజులు ఈ శిక్షణా కేంద్రం కొన సాగుతుందని, ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. వివరాలకు 9951585679 నంబర్ లో సంప్రదిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ నిపుణులు అంకమ్మరావు, కృష్ణ ప్రసాద్, శిక్షణా కేంద్రం బాధ్యులు పి సాంబశివరావు, స్థానిక నాయకులు బి ముత్యాలరావు, షేక్ ఖాశిం వలి, షేక్ బాషా పాల్గొన్నారు.

పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి హేయం: ఉమా శంకర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఉగ్రవాదులు పర్యాటకులపై దాడి చేయటం హేయమైన చర్య అని ప్రముఖ సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ఘటనలో మృంతీ చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. పర్యాటకులపై జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ శ్రీరామ ఉత్సవ సమితి గుంటూరు వారి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం స్థానిక హిమనీ సెంటర్ నుంచి ఆస్టర్ రమేష్ హాస్పిటల్ సిగ్నల్స్ వరకు కొవొత్తులతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం డాక్టర్ ఉమా శంకర్ మాట్లాడుతూ ఉగ్రవాద సంస్థలను అణచివేసేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో బీజేపీ గుంటూరు జిల్లా అధ్యక్షులు తిరుపతిరావు, నాయకులు సురేష్ జైన్, శ్రీరామ ఉత్సవ సమితి కమ్యూనిటీ సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే

విశాలాంధ్ర- సత్తెనపల్లి రూరల్ : భీమవరం గ్రామంలో పల్లె పండుగ సందర్భంగా ఇచ్చిన హామీల్లో భాగంగా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో గురువారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. రూ. 8లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్. రూ. 8 లక్షల నూతనంగా నిర్మించిన సైడ్ డ్రైన్స్, రూ.5 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన కల్వర్టును ప్రారంభించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించారు. వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెనాలిని క్షయ వ్యాధి రహిత పట్టణానికి కృషి

విశాలాంధ్ర-తెనాలి : పట్టణాన్ని క్షయ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని డాక్టర్ పల్లికొండ రవికుమార్ తెలిపారు. పట్టణంలోని నందులపేట యుపీహెచ్‌సీ పరిధిలోని ఊపిరితిత్తుల టిబికి మందులు వాడుతున్న క్షయ వ్యాధిగ్రస్తుని కుటుంబ సభ్యులకు ఎయిమ్స్ నుండి జూనియర్ రెసిడెంట్ డాక్టర్ ఉత్కర్ష తివారి సివై టిబి టెస్ట్ చేశారని రవి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2025 నాటికి క్షయ వ్యాధి లేని భారతదేశంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సివై టిబి టెస్ట్ ఫలితాల ద్వారా క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులలో టిబి రాకుండా ముందుగానే ప్రివెన్సన్ థెరపి ఇవ్వొచ్చని తద్వారా కుటుంబ సభ్యులకు భవిష్యత్తులో క్షయ వ్యాధి వచ్చే అవకాశం లేదని తెలిపారు. డాక్టర్ ఉత్కర్ష తివారి మాట్లాడుతూ జిల్లా క్షయ వ్యాధి నివారణాధికారి డాక్టర్ దాసరి శ్రీనివాసరావు సూచన మేరకు తెనాలిలో సివై టిబి టెస్ట్ చేస్తుం న్నామని తెలిపారు. క్షయ వ్యాధి లేని తెనాలి పట్టణంగా ఉండేందుకు ప్రతి ఒక్క వైద్య సిబ్బంది, పౌరుడు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులు, ఎయిమ్స్ సిబ్బంది హేమంత్ కుమార్, తెనాలి టిబి యూనిట్ హెల్త్ విజిటర్స్ దిలీప్‌కుమార్, భార్గవి పాల్గొన్నారు.

విద్యార్థుల విజయానికి పునాదులు

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులే: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పరీక్షల్లో విద్యార్థుల కృషితో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం కూడా వారి విజయానికి పునాదులని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ కొనియాడారు. పది పరీక్షా ఫలితాల్లో భీమవారిపాలెం శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు పట్టణ స్థాయిలో అత్యధికంగా 600 మార్కులకు గానూ 596శ్రీప్రణస్య, 595 మార్కులతో భువనకీర్తి, 594 మార్కులతో తనూజ నిలిచారు. ఎమ్మెల్యే గురువారం ఈ ముగ్గురు విద్యార్థుల ఇళ్లకు వెళ్లి అభినందించారు. గత కొన్నేళ్లుగా పదో తరగతి ఫలితాల్లో ఈ పాఠశాల గొప్ప పేరు గడించిందన్నారు. విద్యార్థుల విజయ పరంపరలో పాఠశాల ఉపాధ్యాయుల కృషి అనిర్వచనీయమని కొనియాడారు. పాఠశాలలో 151 మంది విద్యార్థులకు 590 మార్కులపైన 9 మంది, 500 మార్కులు 124 మంది విద్యార్థులు సాధించారని, బ్రాంచ్ సగటు 538గా ఉత్తమ స్థాయిలో నిలిచిందని ప్రిన్సిపల్ విజయమాధురి వెల్లడించారు. పాఠశాల తెనాలి జోన్ కో-ఆర్డినేటర్ గోపీచంద్, డీన్ రవికుమార్, సి-బ్యాచ్ ఇన్‌ఛార్జ్ అజయ్ కుమార్ విద్యార్థులను అభినందించారు.

ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

-అంజుమాన్ కమిటీ

విశాలాంధ్ర-పొన్నూరు: జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదులు దాడి చేసి అమాయకులను హతమార్చడాన్ని ఖండిస్తు పొన్నూరు అంజుమాన్ కమిటీ ఆధ్వర్యంలో పొన్నూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో సంతాప క్యాండిల్ ర్యాలీ నిర్వహించి మృతులకు నివాళులర్పించారు. ఉగ్రవాద చర్యలను ఇస్లాం ఎప్పటికీ ఒప్పుకోదని అంజుమన్ కమిటీ అధ్యక్షుడు మగ్బుల్ బేగ్ ఖండించారు. ఉగ్రవాదులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని ర్యాలీలో నినాదాలు చేశారు.

విద్యుత్ వైర్లకు మంటలు..

స్పందించని అధికారులు

విశాలాంధ్ర-పొన్నూరు: 23వ వార్డు కమ్యూనిటీ హాల్ వద్ద ఉన్న విద్యుత్ స్తంభానికి మెయిన్ లైన్ వైర్లు గురువారం మంట లు చెలరేగటంతో వార్డు ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. గత కొంత కాలం నుండి విద్యుత్ తీగలపై మంటలు చెలరేగుతున్నాయని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని వార్డు ప్రజలు ఆరోపించారు. పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో చిన్నారులు ఆరు బయట ఆడుకుంటారని ఏ క్షణం ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

ప్లాస్టిక్ కవర్లు సీజ్

విశాలాంధ్ర-పొన్నూరు: పట్టణంలో గురువారం కమిషనర్ ఎం.రమేష్ బాబు ఆధ్వర్యంలో వివిధ వ్యాపార దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. షరాఫ్ బజార్, ఆంజనేయ స్వామి దేవస్థానం దగ్గర వ్యాపారస్తుల వద్ద నిషేధించబడిన ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని గుర్తించారు. వారి వద్ద నుండి 403 కేజీల ప్లాస్టిక్ కవర్లను సీజ్ చేశారు. యజమానుదారులకు రూ.3500 జరిమానా విధించారు. ప్లాస్టిక్ కవర్లు అమ్మితే అపరాధ రుసుం తప్పదని కమిషనర్ హెచ్చరించారు.

సంస్కరణల ప్రతిఫలమే పదిలో అద్భుత ఫలితాలు: జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : కూటమి ప్రభుత్వం విద్యావ్యవస్థలో చేపట్టిన సంస్కరణల ప్రతిఫలమే 10వ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు అని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఈసారి అనేక మంది కార్పొరేట్ విద్యార్థులకు దీటుగా కఠోర శ్రమ, అంకితభావంతో అత్యధిక మార్కులతో సర్కారు విద్యా వ్యవస్థ బలాన్ని చాటి చెప్పారన్నారు. వీరంతా రాష్ట్రంలోని ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తారన్నారు. పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు గురువారం ఈమేరకు అభినందనలు తెలిపారు. పదో తరగతి పరీక్షల్లో 591 మార్కులు సాధించిన వినుకొండ, విఠంరాజుపల్లె జడ్పీ బాలికోన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థినులు జె. ఖతిజ, విప్పర్ల చాతుర్య, చీకటీగలపాలెం ఆదర్శ పాఠశాల విద్యార్థి టి. సాయి రాంకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈపూరు మండలం కొండ్రముట్ల జడ్పీ ఉన్నత పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించినందుకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులకు ఆయన ప్రశంసలు తెలియజేశారు. పల్నాడు జిల్లా గతేడాది పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 18వ స్థానంలో నిలిచినప్పటికీ, ఈ ఏడాది 11వ స్థానానికి ఎగబాకడం గర్వకారణమన్నారు.

ఉగ్రదాడికి నిరసనగా బీజేపీ ర్యాలీ

విశాలాంధ్ర - వినుకొండ : కాశ్మీర్లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడులకు నిరసనగా వినుకొండ బీజేపీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ నిర్వహించారు ..ఉగ్రమూకల చేతిలో మరణించిన వారికి నివాళులు అర్పించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు శశి కుమార్, నియోజకవర్గ అధ్యక్షులు యార్లగడ్డ లెనిన్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని పార్టీ ఆఫీసు నుండి ర్యాలీ నిర్వహించారు. టౌన్ అధ్యక్షులు సుధాకర్ ,మేడమ్ రమేష్ మరియు నియోజకవర్గ బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుధా, గణేష్, దాసు, లక్ష్మీనారాయణ, ఎం.వి అప్పారావు, లాయర్ చంద్రమోహన్, నారిశెట్టి మహేష్, పత్తి మణికంఠ, గోదవర్తి సుజాత, కవలకుంట జాన్ బాబు, గట్టుపల్లి శ్రీను, నాసరయ్య, సెట్టి హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-నూజెండ్ల: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జాతీయ పంచాయ తీరాజ్ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధి హామీ సిబ్బందితో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డి షేక్ రబ్బానీ మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టం చేయడం కోసం కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 24న నిర్వహిస్తారని అన్నారు ఈకార్యక్రమంలో సర్పంచ్ వీర్ల వెంకటస్వామి,ఏపీఓ ఆంజనేయరాజు, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, ఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్స్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర - దాచేపల్లి : జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలను గురువారం దాచేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఎంపీపీ కందుల జాను, ఎంపీడీఓ పప్పుల రత్నం తదితరులు మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి గ్రామీణ ప్రాంతాలను ఇంకా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కార్యదర్శులు, అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

రుణ మేళాకు 150 మంది హాజరు

విశాలాంధ్ర - దాచేపల్లి : నగర పంచాయతీ కార్యాలయంలో గురువారం వ్యక్తిగత రుణ మేళా (క్రెడిట్ క్యాంపు) కార్యక్రమాన్ని నిర్వహించారు. బీసీ, ఓబీసీ, కాపు కార్పోరేషన్ల ద్వారా అర్హులైన వారందరికీ బ్యాంకులు రుణాలు ఇస్తాయి. దీని కోసం 150 మందికి పైగా హాజరయ్యారు. కమిషనరు ఎంవీ అప్పారావు, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి

విశాలాంధ్ర - దాచేపల్లి : నగర పంచాయతీ పరిధిలో నడికుడి పారిశ్రామిక వాడ సమీపంలోని వీధిలో ఓ శతాధిక వృద్ధురాలు వేసవి తీవ్రతకు మృతి చెందారు. ఆమెకు ఎనిమిది మంది సంతానం. మూడు తరాలకు పైబడి చూసిన ఆమె తన కుటుంబంలో దాదాపు 200 మందిని తన చేతుల మీదుగా ఎత్తుకొని పెంచి పెద్ద చేసింది. ఆ ప్రాంతానికి పెద్ద దిక్కుగా ఆమె మృతదేహాన్ని బంధువులు, సంఘీయులు, కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు సందర్శించి నివాళులర్పించారు. ఆమె వారసులంతా హాజరై బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు.

దేశ సమగ్రత, ఐక్యతను దెబ్బతీసేందుకే పహెల్గాం ఉగ్రదాడి

విశాలాంధ్ర - వినుకొండ : దేశ సమగ్రత, ఐక్యతను దెబ్బతీసేందుకు పాక్ ప్రేరేపిత ఉగ్రవాద శక్తులు పహల్గాంలో రక్తపాతం సృష్టించాయని ప్రభుత్వ చీఫ్ విప్ ఆవేదన వ్యక్తం చేశారు. ముష్కరుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయక ప్రజల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడుని ప్రార్థిస్తున్నట్లు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రవాద దాడిని అత్యంత హేయమైన చర్యగా పేర్కొన్న ఆయన ఈ దాడి ఆ ప్రాంతంపైనే కాక, మానవత్వంపై, శాంతిపై జరిగిన దుశ్చర్య అన్నారు. పాకిస్థాన్, అక్కడి ఉగ్రవాద మూకల ఇటువంటి చర్యలేవీ ఎన్నటికీ భారతదేశ సంకల్పాన్ని బలహీనపరచలేవన్నారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఉగ్రదాడిలో నెల్లూరు, విశాఖకు చెందిన ఇద్దరు తెలుగువారు మృతిచెందడం ఎంతో కలచి వేసిందన్నారు. విశాఖ వాసి చంద్రమౌళి, నెల్లూరు జిల్లా కావలికి చెందిన మధుసూదనరావు ఉగ్రదాడిలో మృతిచెందారని, మృతుల కుటుంబాలకు సీఎం చంద్రబాబు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని, వారికి అన్ని విధాలా కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వ తరఫున కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించి సంఘీభావం తెలిపారన్నారు. ఉగ్రవాదానికి మతం, సంస్కృతి, జాతీయత ఉండదని... అది కేవలం హింస, భయం, విధ్వంసం సృష్టించడానికే పనిచేస్తుంది. అందుకే, దీన్ని మనం అంతా కలిసి అంతం చేయాలన్నారు. ప్రజలందరూ ఈ క్లిష్ట సమయంలో ఐక్యంగా నిలబడాలని, ఉగ్రవాద శక్తులకు తగిన గుణపాఠం తప్పక నేర్పే సమయం ఆసన్నమైందన్నారు. కేంద్రం, భద్రతా బలగాలు ఈ దాడి వెనక కుట్రను బయటపెట్టి, దోషులను కఠినంగా శిక్షిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

అన్నదాన కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర-మాచర్ల: శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి మహోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 16వ రోజు పండుగను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉత్సవాల్లో భాగంగానే స్వామివారికి కళ్యాణం జరిగిన 16వ రోజు పండుగకు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం ఆనవాయితీగా వస్తుందని ఆయన అన్నారు. పల్నాడు ప్రాంతంలోని మాచర్లలో వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఉత్సవాలలో భాగంగా కన్నుల పండువగా నిర్వహించే కళ్యాణం, రథోత్స వానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి భారీగా భక్తులు తరలి వస్తారన్నారు. అన్ని దానాలలో కల్లా అన్నదానం గొప్పదని, అన్నదాన కార్యక్రమానికి ప్రముఖ వ్యాపారవేత్త గుంటుపల్లి వెంకట గాంధీ సహకరించినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కంభంపాటి చంటి, గాజుల వెంకట అనంత గణేష్, కొమెర అనంత రాములు, బాబి, సూరే యలమంద, వజ్రం నాయక్, మున్నా రాంబాబు, లక్ష్మణ్, లాలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయినికి డాక్టరేట్

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయిని వి.పద్మకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది. తెలుగు ప్రాచ్య భాషా విభాగాధిపతి ఆచార్య ఎన్.వి. కృష్ణారావు పర్యవేక్షణలో "సలీం కథాసాహిత్యానుశీలన " అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది. 2005లో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా చేరిన ఆమె డాక్టరేట్ సాధించాలనే లక్ష్యంతో కొనసాగారు. యూజీసీ నెట్, ఏపీసెట్ వంటి అర్హతా పరీక్షలలో విజయం సాధించి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో తెలుగు ప్రాచ్య భాషా విభాగంలో పరిశోధన చేపట్టారు. రెండు అంతర్జాతీయ, ఐదు జాతీయ సదస్సుల్లో పాల్గొని ఆమె పరిశోధనా పత్రాలను సమర్పించారు. ఇప్పటి వరకు ఆమె రాసిన ఏడు పరిశోధన పత్రాలు యూజీసీ కేర్ లిస్టెడ్ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయని తెలిపారు. వి. పద్మ డాక్టరేట్ సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.నాగలక్ష్మీ , సహోపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

గ్రామాల్లో నిర్మాణాత్మక పురోగతి

విశాలాంధ్ర-నరసరావుపేట: గ్రామాలలో నిర్మాణాత్మక పురోగతి, మౌలిక వసతుల ఏర్పాటుకు పంచా యతీ రాజ్ చట్టం ఎంతో ఉపయోగ పడుతుందని, జిల్లా రెవిన్యూ అధికారి మురళి అన్నారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయములోని పి.జి.ఆర్. ఎస్ సమావేశ మందిరంలో జాతీయ పంచాయతి రాజ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మురళి మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే లో కూడా పంచాయతీలకు సంబంధించి ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. 73,74 యాక్ట్ ప్రకారం పంచాయతీ రాజ శాఖ చాలా పటిష్టంగా ఉండన్నారు. ఇండిపెండెంట్గా చర్యలు తీసుకొనే శాఖ పంచాయతి రాజ్ శాఖ అని అన్నారు. గ్రామ పంచాయతీలకు నిధులు అందించడం జరుగుతుందన్నారు. జిల్లా పంచాయతీ అధికారి భాస్కర రెడ్డి మాట్లాడుతూ 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 24న పంచాయతీ రాజ్ దినంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన పంచాయతీ రాజ్ శాఖ ప్రాసస్త్యాన్ని వివరించారు. డిప్యూటి కలెక్టర్ శ్రీరాములు, జిల్లా విద్యా శాఖాధికారి చంద్ర కళ, ఎస్.ఈ. పంచాయతీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

గోవిందమ్మ మృతి బాధాకరం

విశాలాంధ్ర-పెదకూరపాడు: మద్దిరాల గంగాధరు మండల పరిధి లోని75 తాళ్ళూరు గ్రామానికి చెందిన నాయి బ్రాహ్మణ మహిళా సంఘం నాయకురాలు మునగోటి గోవిందమ్మ(75) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. రాష్ట్ర నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ కమిటీ నెంబర్ మద్దిరాల గంగాధర్, సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలతో నివాళులర్పించారు. గంగాధర్ మాట్లాడుతూ గోవిందమ్మ మృతి నాయి బ్రాహ్మణ సంఘానికి తీరని లోటని వారి కుటుంబానికి సంఘం అండగా ఉంటుందని అన్నారు. అనంతరం కుటుంబ సభ్యుల్ని పరామర్శించి సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నాయి బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు ఎం.నారాయణ, మార్సాపురం బాజీ, హుస్సేన్, ప్రసాదు, బ్రహ్మేశ్వరరావు, చిరంజీవి, శ్రీనివాసరావు, సామ్రాజ్యం, చంద్రావతి, లీలావతి, శివ లీల తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

గైనకాలజిస్ట్గా సుజాత బాధ్యతలు

విశాలాంధ్ర-పెదకూరపాడు: సామాజిక ఆరోగ్య కేంద్రంలో గైనకాలజిస్ట్ డాక్టర్ కూచిపూడి సుజాత గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు మెడికల్ ఆఫీసర్ విద్యకు ఆమె జాయినింగ్ రిపోర్టును అందించారు. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఫీల్డ్ ఆపరేషన్ సపోర్టింగ్ సిస్టమ్లో జాయింట్ ఎగ్జిక్యూటివ్ అధికారిగా ఇప్పటి వరకు డాక్టర్ సుజాత సేవలందించారు. గతంలో సత్తెనపల్లి, తెనాలిలో గైనకాలజిస్ట్గా పనిచేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన ప్రసవ సేవలు అందిస్తానని తెలిపారు.

జనసేన కార్యాలయంలో మౌనదీక్ష

విశాలాంధ్ర-నరసరావుపేట: జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన పహల్గామ్ ఉగ్రవాద దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి జనసేన పార్టీ 3 రోజులు సంతాపం ప్రకటించింది, అందులో భాగంగా రెండవ రోజు శుక్రవారం నరసరావుపేట పార్టీ కార్యాలయంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి,నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ సయ్యద్. జిలాని ఆధ్వర్యంలో ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా మౌన దీక్ష నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జీవీఎస్ ప్రసాద్, రొంపిచర్ల మండల అధ్యక్షులు అచ్చుల సాంబశివరావు, నాయకులు జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో విద్యావిహార్ ప్రతిభ



విశాలాంధ్ర-పెదకూరపాడు: పదవ తరగతి ఫలితాలలో పెదకూరపాడు విజయ విద్యా విహార్ హైస్కూల్ విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. 587/600 సాధించి వెదుళ్లపల్లి వెంకట శివ (చిన్నమక్కెన)మండలంలో ఉన్నతంగా నిలువగా, 583 మార్కులతో గోరంట్ల కుసుమ (చినమక్కెన) ద్వితీయ స్థానంలో, నోముల జశ్విత (నందిగామ), 580 మార్కులతో తృతీయస్థానంలో నిలిచారు. 43 మంది పరీక్షకు హాజరవగా 12 మంది 500 పైగా మార్కులు సాధించారు. 96%ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నోముల కోటేశ్వరరావు తెలిపారు. మండలంలో ప్రథమంగా నిలిచిన విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి పాఠశాల చైర్మన్ కొమ్మాలపాటి శ్రీధర్, సెక్రెటరీ శ్రీకాంత్ అభినందనలు తెలిపారు.

పాఠశాల విజయోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-మాచర్ల : పది పరీక్షా ఫలితాలలో జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్టు ఎంఈఓ అల్లి సురేష్, హెచ్ఎం షేక్ సకీరా తెలిపారు. గురువారం ఆ పాఠశాల విద్యార్థులతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలకు చెందిన షేక్ సమీరా 594 మార్కులతో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. 500 మార్కులకు పైగా 32 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీ బాలికల పాఠశాల నుండి ప్రారంభమైన విజయోత్సవ ర్యాలీ పార్కు సెంటర్ వరకూ సాగింది. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ది పొన్నూరు బులియన్ మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏన్నిక

విశాలాంధ్ర-పొన్నూరు: ది పొన్నూరు బులియన్ మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. స్థానిక బులియన్ మర్చంట్ అసోసియేషన్ హాలు నందు గురువారం జరిగిన సమావేశంలో అసోసియేషన్ పెద్దల సమక్షంలో నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. నూతన అధ్యక్షునిగా సంకా మల్లికార్జునరావు, కార్యదర్శిగా షేక్ బాజీ బాబా(అలీషా), ట్రెజరర్ గా ఎండి ఖాసీం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితోపాటు మిగిలిన కార్యవర్గ సభ్యులను త్వరలో ఎన్నుకోవడం జరుగుతుందని అధ్యక్షులు సంకా మల్లికార్జునరావు తెలిపారు. ఈ సందర్భంగా సంకా మల్లికార్జునరావు మాట్లాడుతూ పొన్నూరు బులియన్ మర్చంట్ అసోసియేషన్ సభ్యుల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తానని తెలిపారు. అసోసియేషన్ నూతన భవన నిర్మాణంలో అందరి సహకారంతో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తిరిగి తనను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సభ్యులను ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు, ట్రెజరర్లను అసోసియేషన్ సభ్యులు పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హాజీ సయ్యద్ ఖయ్యూం, అల్ హజ్ బాబు సాహెబ్, షేక్ మక్బూల్, షేక్ బాబ్జి ,ఆలపాటి ఓంకారనాథ్, షేక్ షఫయతుల్లా, వి.లక్ష్మణమూర్తి, సయ్యద్ గౌస్, సమద్ బుజ్జి, ఎస్ ప్రసన్న రావు, బి ప్రదీప్, షేక్ బర్కత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం-బనకచర్ల అనుసంధానం చిరకాల స్వప్నం: జీవీ

కుటుంబసమేతంగా తిరుమల శ్రీవారి సేవలో..

విశాలాంధ్ర - వినుకొండ : పోలవరం-బనకచర్ల లింక్ ద్వారా నదుల అనుసంధానాన్ని కళ్లారా చూడాలన్నదే చిరకాల స్వప్నం అని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఆ దిశగా పని చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు తిరుమల వేంకటేశ్వరస్వామి అన్ని శక్తి సామర్థ్యాలు, అవకాశాలు ఇవ్వాలని ప్రార్థించినట్లు తెలిపారు. గురువారం కుటుంబసమేతంగా తిరుమల శ్రీనివారిని దర్శించుకున్నారు. వీఐపీ విరామ దర్శన సమయంలో ఆయన కుటుంబసభ్యులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. టీటీడీ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో పండితులు వారికి ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం జీవీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర శ్రేయస్సు కోసం శ్రీవారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థ నలు చేసినట్లు తెలిపారు. జీవీ ఆంజనేయులు సతీమణి, శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఛైర్ పర్సన్ లీలావతి, శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ మేనేజింగ్ డైరెక్టర్ హరీష్ దంపతులు, శ్రీవారిని దర్శించుకున్నారు.

ఉగ్రవాదుల ఉన్మాదానికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర-మంగళగిరి : కాశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రవాదుల దాడికి నిరసనగా మంగళగిరి పట్టణంలోని పాత బస్టాండ్ వద్దగల మసీదు నుంచి గౌతమ బుద్ద రోడ్డు మీదగా అంబేద్కర్ సెంటర్ వరకు కొవ్వొత్తుల నిరసన ర్యాలీ నిర్వహించారు. సీపీఐ, సీపీఎం, మైనార్టీల ఆధ్వర్యంలో గురువారం పాత బస్టాండ్ వద్ద గల మసీదు నుంచి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, ఉగ్రదాడిలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఇది అత్యంత హృదయ విదారక సంఘటన అన్నారు. 28 మంది భారతీయులను ఎక్కడి కక్కడ పేర్లు అడిగిమరీ ఉగ్రవాదులు పాశవికంగా చంపటం అత్యంత బాధాకరమైన విషయమని అన్నారు. కేవలం పర్యాటకులను దృష్టిలో ఉంచుకొని ఉగ్రవాదులు పాశవికంగా విచక్షణారహితంగా కాల్పులు జరిపి హతమార్చడం చూస్తే ఇది భారతదేశంలో ఉన్న మతసామరస్యాన్ని దెబ్బ కొట్టాలని హిందూ ముస్లింల మధ్య చిచ్చు రేపే దానికి ఇలాంటి దుశ్చర్యలకు ఉగ్రవాదులు పాల్పడడం సహించరాని చర్య అని వారు అన్నారు. దేశంలో కొంతమంది హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటూ ఉంటే ఉగ్రవాదులు ముస్లిం మతోన్మాదాన్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నారని వారు అన్నారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, బాపనపల్లి వెంకటేశ్వరరావు, సీపీఎం నాయకులు వీవీ జవహర్‌లాల్, జేవీ రాఘవులు, పి. బాలకృష్ణ, వివిధ ప్రజాసంఘాల నాయకులు కె.రామారావు, పి.తిమోతి, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయం ట్రస్ట్ బోర్డు చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-మంగళగిరి : పట్టణంలో వేంచేసియున్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం (శివాలయం) ట్రస్ట్ బోర్డు చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం అట్టహాసంగా జరిగింది. శివాలయం ట్రస్ట్ బోర్డుకు చైర్మన్, 8 మంది సభ్యులను ఎంపిక చేశారు. ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా భోగి కోటేశ్వరరావు, సభ్యులుగా జంజనం వెంకట సుబ్బారావు, సుఖమంచి గిరిబాబు, బాపనపల్లి వాసు, కరుణ, ఉడత లావణ్య, చిలకా బసవమ్మ, ఇసుకపల్లి వెంకట లలిత, తిరుమల శెట్టి మురళీకృష్ణలు ప్రమాణ స్వీకారం చేశారు. దేవాదాయ శాఖ గుంటూరు డివిజన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈవో నారాయణ ఏర్పాట్లను పర్య వేక్షించారు.

భారీ ర్యాలీ : ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని పురస్కరించుకొని చైర్మన్ భోగి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వ హించారు.

పలువురు శుభాకాంక్షలు : నూతనంగా శివాలయం ట్రస్ట్ బోర్డు పాలకమండలి కొలువు తీరింది. ఈ నేపథ్యంలో టీడీపీ నాయకులు ప్రమాణ స్వీకారం చేసిన వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పద్మశాలియ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి, మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, టీడీపీ జిల్లా నాయకులు పోతినేని శ్రీనివాసరావు, టీడీపీ మంగళగిరి పట్టణ అధ్యక్షుడు దామర్ల రాజు, మండల అధ్యక్షులు తోట పార్థసారథి, పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, భోగి వినోద్, మున్నంగి శివ శేషగిరిరావు, వల్లభనేని వెంకటరావు, గోశాల రాఘవ, అన్నం నాగబాబు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

అమ్మవారి కొలుపుల తిరునాళ్ల

విశాలాంధ్ర - దాచేపల్లి : ముత్యాలంపాడు వెళ్ళే రోడ్డు మార్గంలో ఉన్న శ్రీఉమా మహేశ్వరీ అమ్మవారి ఆలయంలో గురువారం కొలుపుల తిరునాళ్లను నిర్వహించారు. బుధవారం రాత్రి దాచేపల్లి, నారాయణపురం ప్రధాన వీధుల్లో విద్యుద్దీపాల అలంకరణలో అమ్మవారి ఊరేగింపు చేశారు. భక్తులు, మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. 25వ కొలుపుల తిరునాళ్ళ సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేశారు.

వేసవి సెలవల్లో పిల్లలు జాగ్రత్త

విశాలాంధ్ర - దాచేపల్లి : పాఠశాలలకు వేసవి సెలవలు ఇవ్వడంతో చిన్న పిల్లలను ఇళ్ళ వద్ద జాగ్రత్తగా చూసుకోవాలని తల్లిదండ్రులను సీఐ పొన్నూరు భాస్కర్ సూచించారు. పోలీసుల పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం రాత్రి గామాలపాడులోని గంగమ్మ గుడి వద్ద స్థానిక ప్రజలు, మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి కుంటలు, చెరువులు, క్వారీ గుంతల్లోకి ఈత కొట్టడానికి వెళ్ళకుండా తమ చిన్నారులను చూసుకోవాలని కోరారు. వేసవికాలంలో దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు తమ ఇళ్ళలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఒకవేళ ఎవరైనా ఊర్లకు వెళితే ముందుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అపరిచితులు ఎవరైనా ఫోన్లు చేస్తే తీయవద్దని సూచించారు. అనుమానితులు సంచరిస్తే వెంటనే స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎస్సైలు పాపారావు, సౌందర రాజన్ తో పటు గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతి ప్రధానం

విశాలాంధ్ర-పెదకాకాని: మండల కేంద్ర మైన పెదకాకాని ఎస్టీ జోసఫ్ హై స్కూల్ నందు గురువారం నాడు స్కూల్ యానివర్స్ డే సందర్భంగా ముఖ్యఅతిథిగా పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. అనంతరం విద్యార్థులకు ఎమ్మెల్యే నరేంద్ర బహుమతులు ప్రధానం చేశారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు సిటి, కంకరగుంట 8వ లైను, డోరు నెం.26-17-141రు కాపురస్తులు (లేటు) పిల్లి శ్రీనివాసరావు గారి కుమారుడు **పిల్లి వెంకట పవన్ కుమార్** (సెల్: 9494153703) గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది.

నా క్లయింటు తండ్రిగారైన పిల్లి శ్రీనివాసరావు పేరిట గుంటూరు జిల్లా, పేదేవర్ల గ్రామ (ప్రస్తుతం వెంగళాయపాలెం పరిధి) సర్వే నెం.583/2బి1 నందు 295 చదరపు గజములు స్థలము కలదు. కాగా, సదరు పిల్లి శ్రీనివాసరావు గారి పేరిటకు ది.11-07-1989న విక్రయ దస్తావేజు నెం. 4560/1989గా గుంటూరు జిల్లా రిజిష్ట్రారు వారి కార్యాలయంలో రిజిష్టరు కాబడినది. కాగా, సదరు దస్తావేజు నెం. 4560/1989 ఒరిజినల్ ను నా క్లయింటు తండ్రి పిల్లి శ్రీనివాసరావు గారు జీవించియున్న కాలములో గుంటూరు సిటి, కొత్తపేట వరిధిలో పోగొట్టుకున్నారు. ఈ విషయమై 2014 సంవత్సరములోనే పేపరు ప్రకటన ఇచ్చి, సంబంధిత కొత్తపేట పోలీసుస్టేషన్ నుండి సర్టిఫికెట్ కూడా పొందియున్నారు. అనంతరం పిల్లి శ్రీనివాసరావు గారు సదరు ఆస్తిని గురించి ఎటువంటి లిఖితపూర్వక ఏర్పాట్లు చేయకుండా ది.30-12-2021న మరణించినారు. నా క్లయింటు తల్లిగారైన పిల్లి దేవమణి, సోదరుడైన పిల్లి చైతన్య కుమార్ మరియు సోదరియైన పిల్లి మౌనిక ముగ్గురూ కలిసి హక్కు విడుదల దస్తావేజు వ్రాయించి నా క్లయింటు పేరిటకు రిజిష్ట్రేషన్ చేయించే ఏర్పాట్లులో ఉన్నారు.

కావున సదరాస్తిపై ఎవరికైనా ఎట్టి అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్న యెడల ఈ ప్రకటన ప్రచురితమైన తేదీ నుండి 15 రోజులలోగా తెలియజేయగలరని కోరడమైనది.

సయ్యద్ ఆసిఫ్ అలీ, అడ్వకేట్
కొబ్బాల్దిపేట, గుంటూరు. 93941 55522

WANTED

ఉమ్మడి గుంటూరు జిల్లాలలో SE Circle పరిధిలో AP TRANSCO నందు పనిచేయుటకు High Skilled, Skilled, Gangmen, Security Guards అభ్యర్థులు కావలెను.

QUALIFICATIONS

High Skilled : Diploma EEE, ECE
Skilled : ITI Electricals, ECE
Gangmen : 10th Class, 132KV, 220KV, 400KV టవర్స్ ఎక్కగలిగే సామర్థ్యం కలిగి ఉండాలి.
Security Guards : 10th class మరియు శరీర దారుఢ్యం కలిగి ఉండవలెను.
OC అభ్యర్థులకు 60% Marks, Age : 18 to 35 years.
BC, SC, ST అభ్యర్థులకు 50% Marks, Age : 18 to 40 years.
ఆసక్తిగల అభ్యర్థులు 14 రోజుల లోపు సంప్రదించ గలరు.

S.V. RAMANA REDDY
Ho. No. 87/508-5,
Sree Nagar Colony, B.camp.
KURNOOL. Pin. : 518002
99635 11234

27న గ్రంథాలయ పునర్వికాస సదస్సు

విశాలాంధ్ర-తెనాలి : ఈ నెల 27న విజయవాడ గవర్నర్‌పేటలోని ఎం.బి. విజ్ఞానకేంద్రంలో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో జరగనున్న ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పున ర్వికాస ఉద్యమ సదస్సును విజయవంతం చేయాలని పునర్వికాస ఉద్యమ ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ వల్లూరి శివప్రసాద్ పిలుపు నిచ్చారు. స్థానిక గాంధీనగర్‌లోని సి.పి.ఐ. కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన వివరాలు తెలి యజే శారు. అరసం గుంటూరు జిల్లా అధ్యక్షుడు చెరుకుమల్లి సింగారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శివప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలోని అనేక గ్రంథాలయాలు జీర్ణావస్థలో ఉన్నాయని, వాటిని ప్రభుత్వం బలోపేతం చేసేలా ప్రతిఒక్కరూ కృషి చేయా లన్నారు. ప్రజల్లో గ్రంథాలయాల పట్ల ఆసక్తి తగ్గిందని, పౌర గ్రంథాలయాల్లో సాహిత్య గ్రంథాలకు తగిన ప్రాధాన్యత లభించడంలేదని శివప్రసాద్ విచారం వ్యక్తం చేశారు. అరసం జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్రసాహిత్య అకాడెమీ పురస్కార గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సదస్సులో మేధావులు, సాహితీవేత్తలు, ప్రజాఉద్యమ నాయకులు పాల్గొన న్నారని, ఈ సదస్సుకు అన్ని జిల్లాల వారు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరా రు. జనసాహితీ సంపాదకులు కొత్తపల్లి రవిబాబు మాట్లాడుతూ నేడు గ్రంథాలయా లలో ఏదైనా పుస్తకం తీసుకోవాలంటే కేట లాగు లేకపోగా, వెతికి ఇచ్చే తగు సిబ్బంది కూడా లేదని ఆవేదన వ్యక్త పరచారు. ఈ కార్యక్రమంలో చెరుకుమల్లి సింగారావు, గరికపాటి సుబ్బారావు ప్రసంగించారు.

గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక తెనాలి డివిజన్ కమిటీ ఎంపిక

గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక తెనాలి డివిజన్ కమిటీని ఈ కార్యక్రమంలో ప్రకటించారు. ప్రముఖ బాలసాహితీవేత్త షేక్ అబ్దుల్ హకీం జాని, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత బనాల మల్లేశ్వరరావు, గరికపాటి సుబ్బారావు తదితరు లను కన్వీనర్లుగా ఎంపికచేశారు. కాగా కమిటీ సభ్యులుగా చెరుకుమల్లి సింగారావు, చందు సూర్య, కనపర్తి బెన్‌హర్, పరుచూరి వెంకటేశ్వరరావు, బెల్లంకొండ వెంకట్, అలపర్తి వెంకటేశ్వరరావు, వినుకొండ శ్రీరామమూర్తి తదితరులు వ్యవహరిస్తారు.

సమీరాను అభినందించిన కలెక్టర్

విశాలాంధ్ర-మాచర్ల : పది ఫలితాలలో 596 మార్కులతో పట్టణానికి చెందిన జడ్పీ గర్ల్స్ పాఠశాల విద్యార్థిని షేక్ సమీరా సత్తా చాటింది. జిల్లాలో 2వ ర్యాంకును సాధించడంతో ఆమెను కలెక్టర్ అరుణ్ బాబు అభినందించారు. క్రమశిక్షణతో పాటు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా బోధనకు కృషి చేసిన ఆ పాఠశాల హెచ్ఎం సకీనాను అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం సకీనా మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థిని సమీరా 596 మార్కులు సాధించి గత రికార్డును మించిందన్నారు. అదేవిధంగా పి.సంజన 586, ఎస్ ధరణి 581, కే సుధీష్ణ 581 మార్కులు సాధించినట్లు ఆమె తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన తమ విద్యార్థినిని కలెక్టర్ అభినందించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆయేషా, బాలనాగమ్మ, కృష్ణారెడ్డి, ప్రసాద్, నాగరాజు, ఉష, కోటేశ్వరమ్మ, మాలిక, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

'సాయి ఆదిత్య' విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పదవ తరగతి ఫలితాలలో సాయి ఆదిత్య స్కూల్‌లో అతి సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించినట్లు స్కూల్ డైరెక్టర్స్ వెల్లడించారు. షజ్జున 583, లోకేంద్రసాయి 583, ప్రవల్లిక రేణు 582, సాహిల్ షరీఫ్ 581 సాధించారన్నారు. అలాగే 550 మార్కులు పైగా 52 మంది విద్యార్థులు సాధించినట్లు చెప్పారు. ఉత్తీర్ణత శాతం 99.5 అని చెప్పారు. స్కూల్ డైరెక్టర్స్ మోదేపల్లి రవీంద్రబాబు, సూరె రామ్మోహన్ రావు, ప్రిన్సిపల్ సుజాత, వైస్ ప్రిన్సిపల్ సీతామహాలక్ష్మి, ఏఓ కృష్ణారావు, సుబ్బారాయుడు తదితరులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

ముష్కరులను కఠినంగా శిక్షించాలి

కొవ్వొత్తుల నిరసన ర్యాలీలో షేక్ లాల్ వజీర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కాశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిపైన సమగ్ర దర్యాప్తు జరిపి ముష్కరులను కఠినంగా శిక్షించాలని లాఫింగ్ క్లబ్ వ్యవస్థాపకులు షేక్ లాల్ వజీర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పర్యాటకులపై జరిపిన ఉగ్ర దాడిని నిరసిస్తూ గురువారం సాయంత్రం లాఫింగ్ క్లబ్ గుంటూరు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పర్యాటకులపై విచక్షణ రహితంగా కాల్చి చంపిన ఉగ్రవాదాన్ని తుదముట్టించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కాల్పుల్లో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. షేక్ లాల్ వజీర్ మాట్లాడుతూ 28 మందిని కర్కశంగా కాల్చి చంపిన దుర్మార్గ చర్య దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ర్యాలీలో ఉమా, మంజుషా, కవిత, కమల, సంధ్య, వీరరత్నం, మాలకొండయ్య, సీత, జయ, రమాదేవి, కొడాలి రాగిణి, ఈదర్ పాపారావు, యామిని తదితరులు పాల్గొన్నారు.

పీఆర్ ద్వారానే పంచాయతీలు బలోపేతం

విశాలాంధ్ర-దుగ్గిరాల: గ్రామ పంచాయతీలను బలోపేతం చేయడం కోసం పంచాయతీ రాజ్ వ్యవస్థ తీసుకురావడం జరిగిందని ఎంపీడీవో శివప్రసాద్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా 'మై పంచాయతీ – మై ఫ్రెండ్' నినాదంతో ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామ సభలో ఆయన మాట్లాడారు. ఈవోపీఆర్డీ సత్యప్రసాద్, ఏపీఓ మల్లిఖార్జునరావు, జడ్పీటీసీ యల్లమంద, కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కార్మిక సంఘాల రాష్ట్ర సదస్సును

జయప్రదం చేయండి: కాసా

విశాలాంధ్ర-నరసరావుపేట: విజయవాడ ఎంబీ భవనంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు జరిగే కార్మిక సంఘాల రాష్ట్ర సద స్సును జయప్రదం చేయాలని ఏఐటీయూసీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు పిలుపునిచ్చారు. లేబర్ కోడులను రద్దు చేయాలని దేశ సంప దను కాపాడాలని ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిం చాలని బ్యాంకింగ్ రంగాన్ని కాపాడు కోవడం కోసం మే 20న. జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు సర్వం సిద్ధం కావాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని కనీస వేతనం రూ. 35000 ఇవ్వా లని డిమాండ్ చేస్తూ జరిగే సదస్సును జయప్రదం కోరుతూ పల్నాడు జిల్లా నుంచి ఎక్కువ మంది కార్మికులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గురుబ్రహ్మం, ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, నాయకులు ప్రసన్న కుమార్, బాబుల్ నాయక్, వెంకటేశ్వర్లు, గిరి, సాయి, శివ తదితరులు పాల్గొన్నారు.

ఉగ్ర దాడి అమానుషం: లక్ష్మణరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పహల్‌గామ్‌లో టూరిస్టులపై ఉగ్రమూకలు దాడి చేసి 26 మందిని అమానుషంగా కాల్చి చంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయాలకు అతీతంగా దేశ సమగ్రతను కాపాడడానికి భారతీయులంద రూ ఐక్యంగా ఉగ్రవాదం అంతమయ్యే వరకు ఉద్యమించాలన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో అత్యధిక ఆదాయం టూరిజం ద్వారా వస్తుందని, ఇలాంటి అమానుషమైన ఉగ్రదాడులతో టూరిజం పతనమవుతుందన్నారు. 2024 సంవత్సరంలో దాదాపు 20 లక్షలకు పైగా యాత్రికులు జమ్మూ కాశ్మీర్‌ను సందర్శించారని, రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి టూరిజం ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. ప్రపంచ దేశాలన్నీ ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ భారతదేశానికి మద్దతు పలకడం అభినందనీయమన్నారు. సయ్యద్ అదిల్ హుస్సేన్ షా ఉగ్రవాదుల దాడి నుండి యాత్రికులను రక్షించడానికి తీవ్రంగా కృషి చేసి తన ప్రాణాలను అర్పించడాన్ని భారతీయులు మరువలేరన్నారు. యాత్రికులకు తన గుర్రం ద్వారా సహాయ సహకారాలు అందిస్తూ కుటుంబానికి జీవన ఆధారంగా ఉన్న సయ్యద్ అదిల్ హుస్సేన్ షాను నిజమైన హీరోగా భావించాలన్నారు. ముస్లిం సహాయంతోనే అనేక మంది రక్షించబడ్డారని, ముస్లిం వ్యాపారస్తుల సహకారంతో తమ ప్రాణాలను కాపాడుకోగలిగామని యాత్రికులు తెలిపారన్నారు. ఉగ్రవాదుల దాడికి నిరసనగా ముస్లిం వ్యాపారస్తులందరూ స్వచ్ఛందంగా బంద్ పాటించారన్నారు. ఉగ్రవాదులపై చేసే దాడి ముస్లింలపై చేసే దాడిగా చిత్రీకరించవద్దని లక్ష్మణరెడ్డి కోరారు. భారతీయ లౌకిక తత్వాన్ని కాపాడటానికి ఐక్య కృషి జరగాలన్నారు.

దాడులతో భారతీయ స్ఫూర్తిని చెదరగొట్టలేరు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పహల్గాం ఘటన పిరికిపంద చర్య అని.. ఇలాంటి దాడులతో భారతీయ స్ఫూర్తిని చెదరగొట్టలేరన్నారని పలువురు పలువురు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు చెప్పారు. పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా పట్టణంలోని కళామందిర్ సెంటర్‌లో సీపీఐ ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించి, మానవహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి సీపీఐ ఇన్‌చార్జి ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుబాని అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడిని అమానుష చర్యగా అభివర్ణించారు. కాశ్మీర్‌లో ఉగ్రవాద చర్య చాలా బాధాకరం, హేయమైన చర్యని అన్నారు. అమాయకులైన ప్రజల ప్రాణాలను తీసుకోవడం ఉన్మాద చర్యగా వారు అభివర్ణించారు. 145 కోట్ల భారతీయులు ఏకతాటిపైకి రావాలని.. తీవ్రవాదం ఏ రూపంలో ఉన్న మట్టు పెట్టాలన్నారు. బాధితులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉండాలన్నారు. ఇలాంటి దొంగదెబ్బలతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరని పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలని, ఉగ్రవాదులకు బుద్ధి చెప్పాలని కోరారు. ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న సంస్థల పట్ల కఠినంగా వ్యవహరించి ఉగ్రవాదాన్ని తరిమికొట్టాలని, దేశ సమైక్యత, సమగ్రత కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ,కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, లోక్‌సత్తా, జనక్రాంతి పార్టీలతో పాటు ముస్లిం జేఏసీ నాయకులు ఎం రాధాకృష్ణ, సమద్‌ఖాన్, అజారుద్దీన్, మల్లిబాబు, పేరుబోయిన వెంకటేశ్వర్లు, మౌలాలి, అల్లాబక్షు, జబ్బార్, షేక్ జరినా సుల్తానా, మిరియాల రత్నకుమారి, చెరుకుపల్లి నిర్మల, మాదాసు భానుప్రసాద్, షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో తాగునీటి సరఫరాను పర్యవేక్షించాలి: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : వేసవి దృష్ట్యా గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో తాగునీటి సరఫరాపై ఇంజినీరింగ్ అధికారులు దృష్టి సారించాలని, వార్డుల వారీగా డీఈఈలు క్షేత్రస్థాయిలో తాగునీటి సరఫరాని పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. నగరంలోని మద్దిరాల కాలనీ, బసవతారకనగర్, ఆర్టీసి కాలనీ ప్రాంతాల్లో గురువారం కమిషనర్ పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో తాగునీటి సరఫరాపై ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయని, వార్డుల వారీగా పైప్ లైన్ మరమ్మతులకు సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లోనే అనుమతులు ఇచ్చినందున స్థానిక ఏఈలు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సిల్ట్ కార్మికుల ద్వారా రెండు రోజుల్లో పూడిక తీయించాలని ప్రజారోగ్య కార్మికులను, ఔట్ ఫాల్ డ్రెన్‌పై ఆక్రమణలను తొలగించాలని పట్టణ ప్రణాళిక కార్యదర్శులను ఆదేశించారు. పర్యటనలో ఈఈ సుందర్రామిరెడ్డి, డీఈఈ నాగభూషణం, ఎస్ఎస్ ఐజాక్, ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థినిని అభినందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పెదకాకాని : మండలంలో 10వ తరగతి ఫలితలలో పెదకాకాని నందమూరి తారకరామారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుచున్న పెదకాకాని బాజీ నగర్‌కు చెందిన షేక్ రిజ్వానకు 591/600 మార్కులు సాధించిన సందర్భంగా విద్యార్థిని రిజ్వానను గురువారం పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు మురళీకృష్ణ, విద్యార్థిని తండ్రి పలువురు పాల్గొన్నారు.

చలి వేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-దుగ్గిరాల: శ్రీసాయి వెంకటేష్ పాలి క్లినిక్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన మంచి నీటి చలి వేంద్రంను హైకోర్టు అడ్వకేట్ బత్తిన శారద రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చటానికి ఉడతా భక్తి గా ప్రజలకు సేవ చేయాలనే సదుద్దేశంతో దుగ్గిరాలలో ఈ కార్యక్రమాన్ని శ్రీ సాయి వెంకటేష్ పాలి క్లినిక్ నిర్వాహకులు ప్రముఖ ఆర్.ఎం.పి. బండారు నాగరాజు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. బిజెపి సీనియర్ నాయ కులు వెలిదండి శ్రీనివాసరావు, ఎల్లబోయిన సుబ్బారావు గ్రామ ప్రజలు, పాలీ క్లినిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కు

రుసుము వసూలు చేయొద్దు: ఎస్టీయూ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : మెడికల్ సర్టిఫికేట్ వెరిఫికేషన్ కోసం ప్రభుత్వ ఉపాధ్యాయులు వద్ద ఎటువంటి రుసుము వసూలు చేయవద్దని కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ దగ్గర నుంచి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వారికి ప్రొసీడింగ్స్ లెటర్ అందినప్పటికీ జీజీహెచ్‌లో మెడికల్ బోర్డు వారు ఉపాధ్యాయుల వద్ద రూ.1500లు వసూలు చేస్తున్నారని, దానిని మినహాయించాలని ఎస్టీయూ గుంటూరు జిల్లా అధ్యక్షులు డి.పెదబాబు కోరారు. ఉపాధ్యాయుల ట్రాన్స్‌ఫర్స్ 2025లో భాగంగా ప్రిఫరెన్షియల్ కేటగిరిలో ట్రాన్స్‌ఫర్లు కోరుకుంటున్న ఉపాధ్యాయులు ఈ నెల 24, 25, 26 తేదీలలో గుంటూరు జీజీహెచ్‌లో జరిగే మెడికల్ సర్టిఫికేట్ వెరిఫికేషన్ కోసం వస్తున్నారని, ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై జీజీహెచ్ డిప్యూటీ ఆర్ఎంఓకు ఎస్టీయూ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పెదబాబు మాట్లాడుతూ మెడికల్ సర్టిఫికేట్ వెరిఫికేషన్ కోసం వచ్చిన దివ్యాంగ ఉపాధ్యాయులు, కిడ్నీ, గుండె, క్యాన్సర్ సంబంధిత వ్యాధిగ్రస్తులైన ఉపాధ్యాయులు ఎక్కువ సేపు నిలబడి ఉండలేరని, వారికి కుర్చీలు సమకూర్చడం, వారికి తగిన నీటి సదుపాయం ఏర్పాటు చేయాలని కోరారు. ఎక్కువ మంది ఉపాధ్యాయులు మెడికల్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం రావడం వలన, ఇక్కడ తక్కువ ఓపీ కేంద్రాలు పెట్టడం వలన, వారు ఎక్కువ సేపు నిలబడలేక ఇబ్బందులకు గురవుతున్నారు, వారి సంఖ్యకు తగ్గట్టుగా ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేసి ఆయా కేటగిరీలను బట్టి వారిని విభజించి ఆ క్రమంలో వారికి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసి వారికి ఇబ్బంది లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. సదరం సర్టిఫికెట్ ఉన్న ఉపాధ్యాయులకు మాత్రమే మెడికల్ చెక్ అప్ చేసి మెడికల్ సర్టిఫికెట్ ఇష్యూ చేస్తామని జీజీహెచ్ మెడికల్ బోర్డు వారు తెలిపారని, కానీ డీఈఓ గుంటూరు వారి నుంచి గాని లేదా కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారి నుంచి గాని మెడికల్ బోర్డుకు అలాంటి సమాచారం ఇవ్వలేదని, కొత్తగా వచ్చిన వారైనా, సదరన్ సర్టిఫికెట్ లేకపోయినా, వారి వారి అర్హతలను బట్టి వారికి పరీక్షలు నిర్వహించి వారికి మెడికల్ సర్టిఫికెట్ ఇప్పించి వారి ట్రాన్స్‌ఫర్లకు సహాయపడాలని కోరారు.

పదిలో సత్తాసాటిన శాంతినికేతన్ స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర - కృత్తివెన్ను: లక్ష్మీపురం గ్రామంలో ఉన్న శాంతినికేతన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి సత్తాచాటారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని తిరుమాణి డిస్సీ 573 మార్కులతో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందని ప్రిన్సిపల్ ముఖేష్ కుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. 26 మంది విద్యార్థులు తమ పాఠశాల నుండి పరీక్షలకు హాజరవ్వగా 24 మందికి విద్యార్థులు ఫస్ట్‌క్లాస్ లోనూ, ఇద్దరు విద్యార్థులు సెకండ్ క్లాస్ లోను పాస్ అయ్యారని ఆయన ప్రకటనలో తెలిపారు. 13 మంది విద్యార్థులు 500 పైన మార్కులు సాధించినట్లుగా ఆయన వివరించారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

రైల్వే ఆసుపత్రికి ఫిజియోథెరపీ పరికరాలు విరాళం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్): రైల్వే ఆసుపత్రికి ఫిజియోథెరపీ సంబంధించిన అధునాతన పరికరాలను విజయవాడ డివిజన్‌లోని దక్షిణ మధ్య రైల్వే మహిళా సంక్షేమ సంస్థ (SCRWWO) సహాయంతో అందిస్తున్నట్లు విజయవాడ డివిజన్ అధ్యక్షురాలు డాక్టర్ వర్ష పాటిల్ తెలిపారు గురువారం రైల్వే ఆస్పత్రిలో ఆమె నాయకత్వంలో అత్యాధునిక ఫిజియోథెరపీ యంత్రం – ఇంటెలెక్ట్ మొబైల్ కాంబో-ను విరాళంగా అందజేశారు. 4.5 లక్షల విలువైన అధునాతన ఫిజియోథెరపీ యూనిట్, ఇంటర్ ఫెరెన్షియల్ థెరపీ (IFT), ట్రాన్స్‌క్యుటేనియస్ ఎలక్ట్రికల్ నెర్వ్ స్టిమ్యులేషన్ (TENS) ఇతర నొప్పి నిర్వహణ పద్ధతులను అనుసంధానిస్తుంది. ఈ అత్యాధునిక పరికరాలు రోగులకు శస్త్రచికిత్స తరువాత ఫిజియోథెరపీ చేయడానికి ఎంతో ప్రయోజనంగా ఉంటాయన్నారు. డివిజనల్ రైల్వే ఆసుపత్రి ప్రస్తుతం రోజుకు సుమారు 60 మంది ఫిజియోథెరపీ రోగులకు సేవలు అందిస్తోంది, చాలా మంది మేజర్, మైనర్ ఆర్థోపెడిక్ సర్జరీల నుండి కోలుకుంటున్నారు. "ఇన్‌పేషెంట్ల కోలుకునే ప్రక్రియలో ఫిజియోథెరపీ ఒక ముఖ్యమైన భాగం. ఈ విరాళం రోగుల పునరావాసం, నొప్పి నివారణను వేగవంతం చేయడంలో ఎంతో సహాయపడుతుంది" అని డాక్టర్ వర్ష పాటిల్ అన్నారు. రైల్వే ఆసుపత్రిలోని ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ జీఎమ్‌డి చారి, (ఎంఎస్) మాట్లాడుతూ ఈ సౌకర్యం ద్వారా ఏటా దాదాపు 300 మేజర్, 750 మైనర్ ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సలను నిర్వహించడానికి ఉపయోగపడతాయి అలాగే రోగులు త్వరగా కోలుకోవ డానికి ఫిజియోథెరపీ చాలా అవసరం. ఈ కొత్త యంత్రం సత్వర సేవలకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ కె. ప్రభావతి, రైల్వే మహిళా సంక్షేమ సంస్థ సభ్యులు, డాక్టర్స్, పాల్గొన్నారు.

కొనసాగుతున్న జనసేన నిరసనలు

విశాలాంధ్ర - గుడివాడ : కశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద దాడి ఘటనపై డిప్యూటీ సీఎం (జనసేన పార్టీ అధ్యక్షుడు) కొణిదల పవన్ కళ్యాణ్ 3 రోజుల పాటు నిరసన కార్యక్రమాలు చేపట్టామని జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. అయితే పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు 2వ రోజు గురువారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయం వద్ద పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ గారి ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, పట్టణ ఉపాధ్యక్షులు వేమూరి త్రినాథ్, దుర్గా, తెలుగు మహిళ వీరమాచినేని శైలజ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

కళాశాల యాజమాన్యం

వేధింపుల వల్లే ప్రవీణ్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు

విశాలాంధ్ర విజయవాడ ఎడ్యుకేషన్ : ఎన్నారై మెడికల్ కాలేజ్ డీన్, వైస్ ప్రిన్సిపల్ వేధింపుల వల్లే తమ కుమారుడు శీరం దత్త ప్రణీత్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని తల్లిదండ్రులు రాజేశ్వర రావు, ఉమాదేవి ఆరోపించారు. కాలేజ్ యాజమాన్యానికి ప్రజా ప్రతినిధులు, పారిశ్రామిక వేత్త అండదండలు ఉన్నాయని, అందుకే పోలీసులు కేసును నీరుగార్చే ప్రయత్నాలు చేశారని వెల్లడించారు. తమ కుమారుని ఆత్మహత్యకు కారకులైన వారిని శిక్షించాలని కోరారు.విశాఖ పట్నంలో మెడికల్ కాలేజ్ విద్యార్థి శీరం ప్రణీత్ ఆత్మహత్య ఘటనపై విద్యార్థి తల్లిదండ్రులు సంచలన ఆరోపణలు చేశారు. ఈ విషయమై వన్ టౌన్ బ్రాహ్మణ వీధిలోని వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ వైజాగ్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ నాలుగవ సంవత్సరం చదువుతున్న తమ కుమారుడు శీరం దత్త ప్రణీత్ మృతి విషయంలో అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. కాలేజ్ డీన్ పి వీ సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ వేధింపులు వల్లే ఆత్మహత్య జరిగిందన్నారు. సంఘటనా స్థలంలో ఆనవాళ్ళు లేకుండా ఆత్మహత్య జరిగిన ప్రాంతాన్ని కళాశాల యాజమాన్యం శుభ్రం చేసిందన్నారు. కాలేజ్ డీన్ పి వీ సుధాకర్ పై గతంలో లైంగిక వేధింపుల ఆరోపణలు కూడా వచ్చాయన్నారు. కాలేజ్ యాజమాన్యానికి ప్రజా ప్రతినిధులు, పారిశ్రామికవేత్తల అండదండలు ఉండడంతో కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. డీన్, వైస్ ప్రిన్సిపల్ యొక్క విద్యార్హతను కూడా రద్దుచేసి వారు ఇకపై ఏ కళాశాలలో చేరకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. విలేకరుల సమావేశంలో విద్యార్థి కుటుంబ సభ్యులు రవి ప్రసాద్ గంగా భవాని, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మే 15 నుంచి 19 వరకు నున్నలోని 500 ఏళ్ల నాటి వేణుగోపాల స్వామి ఆలయ కుంభాభిషేకం

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్) : ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడ రూరల్ మండలం నున్న లో ఉన్న పవిత్రమైన శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వార్ల దేవస్థానంలో మే 15 నుండి 19 వరకు 'అష్టబంధన మహా సంప్రోక్షణ' ను (కుంభాభిషేకం) నిర్వహించను న్నారు. నున్న ఆలయ ప్రాంగణంలో దేవదాయ శాఖ కార్యనిర్వహణాధికారి ఎస్ హేమలత దేవి, ఆలయ అర్చకులతో కలిసి అధికారిక ఆహ్వాన పత్రికలను గురువారం ఆవిష్కరించారు. 500 సంవత్సరాలకు పైగా వారసత్వాన్ని కలిగి ఉన్న ఈ పురాతన ఆలయం, వాస్తవానికి నూజివీడు జమీందార్లు నిర్మించారు. ప్రాంతీయ ఆధ్యాత్మిక చరిత్రలో నెమలిలోని చారిత్రాత్మక శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం తర్వాత రెండవ స్థానంలో ఈ ఆలయం ఉండటం విశేషం. ఈ ఆలయం 2013లో దాని మతపరమైన, నిర్మాణ ప్రాముఖ్యతను కాపాడుతూ పెద్ద పునర్నిర్మాణానికి గురైంది. ఈ సందర్భంగా ఈఓ హేమలతాదేవి మీడియాతో మాట్లాడుతూ ఐదురోజుల పాటు జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలనువైఖానసఆగమ సంప్రదాయాన్ని అను సరించి పంచాహ్నిక దీక్ష, అష్టబంధన, మహా సంప్రోక్షణ కార్యక్రమాలనునిర్వహిస్తామని తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) పర్యవేక్షణలోని ధర్మగిరి వేద పాఠశాలకు చెందిన శ్రీమాన్ మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు మార్గదర్శనం చేస్తూ ఈ వేడుక మొత్తం నిర్వహించ నున్నారన్నారు. ప్రముఖ వేదపండితులు రొంపిచర్ల దత్త కుమార్ ఆయన రుత్విక్కుల బృందం ప్రధాన పూజలు,హోమాలు నిర్వహిస్తారనిఆమె తెలిపారు. ముగింపు రోజైన మే 19న శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి దివ్య శాంతి కల్యాణోత్సవం, అనంతరం భక్తులం దరికీ అన్న సంతర్పణ (సమాజవిందు) నిర్వహించనున్నారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఆధ్యాత్మికంగా, చిరస్మ రణీయంగా నిర్వహించాలని ఈఓ హేమలతాదేవి విజ్ఞప్తి చేశారు. ప్రముఖ పండితులు రొంపిచర్ల శేషాచార్యులు, రొంపిచర్ల రాము, జ్యోతిష్య పండితులు డాక్టర్ మామిళ్లపల్లి ఫణికుమార్ పాల్గొన్నారు.

అర్జున్ సన్నాఫ్ వైజయంతి పేరిట అవార్డు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : విశ్వనట భారతి లేడీ బాస్ విజయశాంతి నటించిన అర్జున్ సన్నాఫ్ వైజయంతి చిత్రం విడుదల సందర్భంగా విజయ శాంతి యువసేన ద్వారా విజయశాంతితో అనుబంధం కలిగివున్న డాక్టర్ పరుచూరి విజయలక్ష్మి కొత్తా పూర్ణానందం కళావేదికపై ఆశిష్ స్టూడియో అధినేత్రి సత్య స్వాతి, ఆమె కుమారుడు సూర్య లకు అర్జున్ సన్నాఫ్ వైజయంతి పేరిట పురస్కారాన్ని ప్రధానం చేశారు. విజయలక్ష్మి మాట్లాడుతూ తల్లి కొడుకుల సన్నివేశాలలో విజయశాంతి తల్లి పాత్రకు హుందాతనం తీసుకువచ్చి ఆమె అపార నటనానుభవ కౌశలాన్ని ప్రదర్శించారన్నారు. వేదికపై డేవిడ్ రాజు, కారుమంచి రాజు, ప్రభల శ్రీనివాస్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీఏ రెండో సంవత్సరం విద్యార్థులకు ప్రారంభమైన ప్రాక్టికల్ పరీక్షలు

విశాలాంధ్ర-కూచిపూడి : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్యకళా పీఠం లో రెండు రోజులు పాటు జరిగే ఎంపీఏ రెండవ సంవత్సరం, నాలుగవ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలు గురు వారం ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలా జరిగాయి. తొలి రోజు ఉదయం" కలాపములు" అంశంపై సాయంత్రం యక్షగానం" అంశంలో పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలకు 18 మంది విద్యార్థులు హాజరు కాగా పరీక్ష నిర్వహణ ాధికారులుగా ఉదయం నాట్యాచార్య హరి రామమూర్తి (విశాఖపట్నం), సాయంత్రం నాట్యాచార్య పసుమర్తి రత్తయ్య శర్మ(కూచిపూడి) వ్యవహరించారు. పరీక్షల సందర్భంగా విద్యార్థులు శ్రీ సిద్ధేంద్ర యోగి విగ్రహానికి నాట్య నివాళులర్పించారు. గాత్రం పైడాక్టర్ వేదాంతం వెంకట దుర్గాభవాని, మృదంగంపై పసుమర్తిహరనాధశాస్త్రి సహకరించారు.

స్పౌజ్ పెన్షన్‌కు ధరఖాస్తు దాఖలు చేసుకోవాలి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ 2023వ సంవత్సరం డిసెంబర్ ఒకటి నుంచి పొందుతూ 2024 సంవత్స రం అక్టోబర్ 31 వరకు తీసుకొంటూ చనిపోయిన వారి భార్యలకు స్పౌజ్ పెన్షన్ దరఖాస్తు దాఖలు చేసుకో వచ్చుననిఎంపీడీవో జె విమాదేవి పేర్కొన్నారు. ఆమె గురువారం సాయంత్రం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంటూ ఈ విధమైన పెన్షన్ల ఆన్లైన్ చేసే ప్రొవిజన్ ప్రభుత్వం కల్పించిం దని ప్రస్తుతం స్పౌజ్. పెన్షన్స్ ఏ విధంగా అప్రూవ్ చేస్తున్నారో ఈ పెన్షన్స్ కూడా అలానే చేయాలని ఆమె సిబ్బందికి సూచన ఇచ్చారు. పెన్షన్ పొం దుతూ మరణించిన వారి భార్యలకు మాత్రమే చేసుకోవడానికి అర్హులని స్పష్టం చేశారు. పెన్షన్ రాకుండా చనిపోయిన భర్త కుటుంబానికి కొత్తగా వితంతువు పెన్షన్ అప్లై చేసుకోవడానికి అవకాశం రాలేదని ఆమె స్పష్టం చేశారు.

నున్న హైస్కూల్ టెన్త్ టాపర్లకు పవర్‌గ్రిడ్

సీనియర్ జీఎం నాగ మోహనరావు సత్కారం

విజయవాడ -విశాలాంధ్ర (వన్ టౌన్): ఇటీవల విడుదలైన పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించిన నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సీనియర్ జనరల్ మేనేజర్ (సీనియర్ జీఎం) కె నాగమోహనరావు ఘనంగా సత్కరించారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పల్లపోతుల రాజేష్, 591 మార్కులు సాధించి పాఠశాలలోనూ, విజయవాడ రూరల్ మండలం, గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గంలో టాపర్‌గా నిలవడమే కాకుండా ఉమ్మడి కృష్ణాజిల్లాలో మూడోస్థానంలో నిలిచాడు. అలాగే జీ ప్రణతి 578 మార్కులతో, కె కారుణ్య 576 మార్కులతో పాఠశాలలో ద్వితీయ, తృతీయస్థానాలలో నిలిచారు. ఈ సందర్భంగా పవర్‌గ్రిడ్ సీనియర్ జీఎం నాగ మోహనరావు జడ్పీ హైస్కూల్‌ను గురువారం సందర్శించి ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు అభినందనలు తెలిపి సత్కరించారు. అనంతరం భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకోవడంపై ఆయన పలు సూచనలు చేశారు. త్వరలో డైమండ్ జూబిలీ ఉత్సవాలను జరుపుకోనున్న హైస్కూల్ 60 ఏళ్లలో పదో తరగతిలో 600 మార్కులకు 591 మార్కులు సాధించి రికార్డు సృష్టించడం హర్షణీయమన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించేలా విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వజ్రాల భూపాల్ రెడ్డి, టీడీపీ గ్రామ అధ్యక్షుడు కలకోటి శ్రీనివాసరెడ్డి, విద్యాశాఖ నున్న కాంప్లెక్స్ సభ్యుడు, పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధి నరెడ్ల సత్యనారాయణ రెడ్డి, పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ గడ్డం కుమార్, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు కళా రాజు, బంగారు రాజు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు



విశాలాంధ్ర-గుడివాడ : గురువారం ఉదయం స్థానిక రైల్వే స్టేషన్లో ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యం లో ఎం.సి.హెచ్. నారాయణ రెడ్డి మామ మునగాల తిరుపతి రెడ్డి జ్ఞాపకార్థం ఉచిత కూలింగ్ మరియు మినరల్ వాటర్ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం జూన్ నెల వరకూ కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.వి. సత్యనారాయణ, చలువాది వెంకట మోహన్ రావు, బొగ్గవరపు తిరుపతయ్య, మల్లిక్, వీర శేఖర్, నారాయణ రెడ్డి, కృష్ణమోహన్, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

హాస్పిటల్స్‌కు ఫైర్ నిబంధనలను సవరించండి

- ఫైర్ డీజీకి ఐఎంఏ విజ్ఞప్తి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్లినిక్స్, చిన్న, మధ్య తరహా ఆసుపత్రులకు రిజిస్ట్రేషన్ విషయంలో ఫైర్ ఎన్ఓసీ చాలా సమస్యగా ఉందని, ఫైర్ నిబంధనలను కొన్ని సవరించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) రాష్ట్ర శాఖ ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్‌ను కోరింది. ఈ మేరకు గురువారం విజయవాడలోని ఫైర్ సర్వీసెస్ కార్యాలయంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు, డాక్టర్ జి.నందకిషోర్ సారథ్యంలో మాదిరెడ్డి ప్రతాప్‌కు వినతిపత్రం అందజేశారు. అంతేకాక 'నేషనల్ ఫైర్ సేఫ్టీ వీక్' సందర్భంగా ఐఎంఏ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వైద్యులకు జూమ్ మీటింగ్ కూడా నిర్వహించింది. ఈ మీటింగ్‌లో వైద్యులు ఎన్వోసీ విషయంలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను మాదిరెడ్డి ప్రతాప్ దృష్టికి తీసుకెళ్ళారు. వైద్యులు చెప్పిన అనేక సమస్యలకు, సందేహాలకు, అనుమానాలను మాదిరెడ్డి ప్రతాప్ నివృత్తి చేశారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి.నందకిషోర్, ఐఎంఏ ఫైర్ సేఫ్టీ కమిటీ చైర్మన్ డాక్టర్ సి.శ్రీనివాసరాజు ఫైర్ ఎన్ఓసి విషయంలో ఎదురవుతున్న సమస్యలను డీజీ దృష్టికి తీసుకు వెళ్లారు. క్లినిక్స్, చిన్న, మధ్య తరహా ఆసుపత్రిలో కూడా భారీ అగ్నిమాపక పరికరాలు అమర్చుకోవాలనడం ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. వీటివల్ల ఆర్థిక భారం తప్ప ఏమాత్రం ప్రయోజనం లేదన్నారు. మాదిరెడ్డి ప్రతాప్ మాట్లాడుతూ తాను కూడా చాలా విషయాలలో మీతో ఏకీభవిస్తున్నా నన్నారు. అయితే నేడు అగ్ని ప్రమాదాలు ఎక్కువగా ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ వల్లనే జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో విద్యుత్తు లోడ్, వాడే వైర్స్ విషయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాల్సిం దేనన్నారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు లోపలి పొగ బయటకుపోయే ఏర్పాట్లు కూడా తప్పనిసరిగా ఉండాలని, బిల్డింగులకు క్యారిడార్స్ ఉంటే లోపల వారు బయటకు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం తగిన జాగ్రత్తలతో అగ్ని ప్రమాదాలను పూర్తిగా నిరోధిస్తామని వైద్యులు మాదిరెడ్డి ప్రతాప్ సమక్షంలో ప్రతిజ్ఞ చేశారు. డీజీని కలిసిన వారిలో ఐఎంఏ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మోటూరు సుభాష్ చంద్రబోస్, ఐఎంఏ జాతీయ యాక్షన్ కమిటీ సభ్యులు డాక్టర్ పి.ఫణిధర్, కోశాధికారి డాక్టర్ టి.కార్తీక్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ టి.సేవ కుమార్, డాక్టర్ డి.అమర లింగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణల నుంచి కాపాడండి : యార్లగడ్డ

విశాలాంధ్ర- గన్నవరం : జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూములు ఆక్రమణల నుండి కాపాడాలని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులు సూచించారు. గురువారం మధ్యాహ్నం మచిలీపట్నంలో జరిగిన జిల్లా సమీక్షా మండలి సమావేశం లో ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రభుత్వ వాళ్లను కాపాడలేని నప్పుడు అధికారులుప్రజాప్రతినిధులు ఉండేటని యార్లగడ్డ ప్రశ్నించారు. వ్యవసాయ ఆధారిత రాష్ట్రమైన మన రాష్ట్రంలో రైతుల సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధ కృషి చేయాలని కోరారు. రైతుల సమస్యలను అధికారులు వేగవంతంగా పరిష్కరించాలనిరైతులను ఎక్కువసార్లుఆఫీసుల చుట్టూ తిప్పించుకోవడం వలన ప్రయోజనం లేదన్నారు. ముఖ్యంగా రైతులకు సాగు నీరు సకాలంలోఅందించడంతోపాటు కాలువ చివరి భూములు కూడా పుష్కలంగా సాగునీరు అందించగలిగితే రైతు ఇబ్బందులు చాలావరకు తొలగిపో తాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ని జిల్లాలో ఒకసారి పరిశీలిస్తే మన జిల్లా నుంచి ఎక్కువ శాతం వలసలు ఉన్నాయని వలసల నివారణకు పారిశ్రామిక అభివృద్ధే శరణ్యమన్నారు. జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయగలిగితే మన జిల్లా నుంచి యువత వలసలు ఆగిపోతాయని యార్లగడ్డ అభిప్రాయపడ్డారు. ప్రస్తుత కుటుంబ ప్రభుత్వం రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పెద్దపీట వేస్తుందని ఆయన తెలిపారు. జిల్లా కేంద్రంలో జిల్లా అభివృద్ధి పాటుపడిన మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని మరోసారి కోరారు.

ఉగ్రవాదుల దాడికి నిరసన దీక్ష

విశాలాంధ్ర - వినుకొండ : జమ్ము కాశ్మీర్ లోని బైసారన్ దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదులు తెగబడి 28 మందిని కాల్చివేయడాన్ని ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు వినుకొండ నియోజకవర్గం శివయ్య స్తూపం సెంటర్ నందు వినుకొండ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను రాయల్ నిరసన దీక్ష చేపట్టారు. మతాలను అడిగి టూరిస్టుని చంపడం ఎంతో బాధాకరమని, చనిపోయిన వాళ్ళ ఆత్మకి శాంతి చేకూరాలని... ఉగ్రవాదుల్ని వెంటనే హతమార్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు లీగల్ సెల్, రామ్ కోటేశ్వరరావు, నక్క రమణారావు, ముండ్రు చంద్రమోహన్, మీసాల శ్రీనివాసరావు,ఎలవర్తి శ్రీనివాసరావు, కే ఎస్ ఎం వి నాయుడు, వరగాని శివశంకర్ బాబు,బి శ్రీనివాసరావు, హనుమంతు, రవికుమార్, పవన్, టిడిపి టౌన్ అధ్యక్షు లు అయూబ్ ఖాన్, సాగర్, జెకె కొండలరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు జనసేన టిడిపి బిజెపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఉగ్ర చర్యకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర-పొన్నూరు: పొన్నూరు పట్టణంలో గురువారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జమ్మూకాశ్మీర్లో ఉగ్రచర్యకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో వాసవి క్లబ్ సభ్యులతో పాటు పట్టణంలోని ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు, ప్రజాస్వామ్యవాదులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ఉగ్రవాదుల చర్యకు నిరసనగా నినాదాలు చేశారు. ఉగ్రవాదులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలన్నారు. భారతదేశ లౌకిక తత్వాన్ని కూలదోచేందుకు పూనుకున్న ఉగ్రవాదులను తుద ముట్టించాలని వారు పేర్కొన్నారు. ఈ ర్యాలీ ప్రదర్శన గాంధీ బొమ్మ సెంటర్ నుండి జిబిసి రోడ్డు మార్కెట్ సెంటర్, అంబేద్కర్ సెంటర్, రేపల్లె బస్టాండ్ ప్రధాన కూడళ్ళలో జరిగింది.

కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దురాగతాన్ని ఖండిస్తూ ఎల్ఐసీ ఉద్యోగుల నిరసన

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: కాశ్మీర్ లోని అనంతనాగ్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన కిరాతక మారణకాండను ఖండిస్తూ గురువారం సాయంత్రం స్థానిక ఎల్ఐసి ఉద్యోగులు, అధికారులు నిరసన తెలిపారు. అరండల్ పేట 4వ లైనులో నున్న ఎల్ఐసి కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎల్ఐసి ఉద్యోగుల యూనియన్ కార్యదర్శి జే. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ కాశ్మీర్ లో ప్రశాంతత నెలకొన్నదని ప్రజలు భావిస్తున్న సమయంలో అనేక మంది అమాయక పౌరులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపడం దారుణమన్నారు.. భద్రతా సౌకర్యాలను మరింత మెరుగు పరచడం ద్వారా రక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. పౌరుల మృతికి సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో క్లాస్1 అధికారులు ఆర్.వి.సుబ్బారావు, జి.కిషోర్ కుమార్, టి. శ్రీనివాసరావు, ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ మచిలీపట్నం డివిజన్ సంయుక్త కార్యదర్శి వి.వి.కే.సురేష్, ఆర్.విజయ రాఘవ, డి.ఉమామహేశ్వర రావు, పి.శ్రీదేవి, డి.సుమ, ఏ.రత్నాకర్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఖో-ఖో పోటీలకు ఎస్‌పిఎస్ క్రీడాకారిణి కృష్ణవేణి ఎంపిక

విశాలాంధ్ర - గుడివాడ : జనవరి 22 నుండి 25 వరకు చిత్తూరు జిల్లా పుత్తూరులో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 19 ఖో ఖో పోటీల్లో స్థానిక ఎస్‌పిఎస్ మున్సిపల్ ప్లస్ స్కూల్‌కి చెందిన డి. కృష్ణవేణి అత్యంత ప్రతిభ కనబరిచినట్లు ఖో-ఖో కోచ్ మదకా ప్రసాద్ తెలిపారు. ఈ నెల 30నుండి మే 4వ తేదీవరకు జరుగు జాతీయస్థాయి అండర్ 19ఖోఖో పోటీలకు రాష్ట్రజట్టులో కృష్ణవేణి స్థానం దక్కించుకుందన్నారు. క్రీడాకారిణి కృష్ణవేణిని జిల్లా ఖో ఖో సంఘ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, కార్యదర్శి మద్దినేని సత్యప్రసాద్, జిల్లా డిసిపి సెక్రెటరీ ఎస్కే జాన్ సాహెబ్, విద్యా కమిటీ చైర్మన్ తేలు శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు వై శ్రీనివాసరావు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

ఎంపీడీవోకు అభినందనలు

విశాలాంధ్ర- పెదపారుపూడి : ఎంపీడీవోగా పని చేస్తూ ఫారిన్ సర్వీసెస్ ఆంధ్ర ప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డిప్యూటీ జోనల్ మేనేజర్ గా బదిలీపై వెళుతున్న టి సీతామహాలక్ష్మిని స్థానిక ఎంపీడీవో పంచాయతీ రాజ్ సిబ్బంది శాలువాలతో, పుష్ప గుచ్ఛాలతో అభినందిస్తూ వీడ్కోలు పలికినట్లు మండల ఈవోపీఆర్డి వంగా శ్రీనివాస్ (వంశీ) ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. తన స్థానంలో నంది వాడ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేస్తున్న మల్లీశ్వరి పెదపారుపూడి ఎంపీడీవోగా పూర్తి బాధ్యతలు స్వీకరించినట్లు వంశీ వివరించారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ పి ఆర్ డి వంగా శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు సాగర్ రాణి, చైతన్య శ్రీనివాస్, విజయ్, రాజేంద్రప్రసాద్, సచివాలయ మహిళా పోలీసులు, స్వప్నమాధురి, స్పందన, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కె13 5జీని విడుదల చేసిన ఒప్పో

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్): కె13 5జీని ఒప్పో ఇండియా విడుదల చేసింది. ఇది విద్యుత్ సామర్థ్యం, ప్రీమియం వినియోగదారు అనుభవంతో ఓవర్ పవర్డ్ పనితీరు అనుభవాన్ని అందించేలా తయారు చేశారు. స్నాప్‌డ్రాగన్ 6 జెన్ 4 మొబైల్ ప్లాట్‌ఫామ్‌తో నడిచే ఈ పరికరం 80 డబ్ల్యు సూపర్వోక్ ఫాస్ట్ ఛార్జర్‌తో కూడిన 7000 ఎంఏహెచ్ గ్రాఫైట్ బ్యాటరీ, సెగ్మెంట్ లీడింగ్ వేపర్ కూలింగ్, అమోలెడ్ డిస్ప్లే, ఇంటెలిజెంట్ నెట్‌వర్క్ ఆప్టిమైజేషన్‌ను కలిగి ఉంది. మృదువైన మల్టీ టాస్కింగ్, ఇమ్మర్సివ్ గేమింగ్, దీర్ఘకాలిక బ్యాటరీ లైఫ్‌తో పాటు నమ్మకమైన కనెక్టివిటీని అందిస్తుంది. ఒప్పో కె13 5జీ తన విభాగంలో పనితీరును పునర్నిర్వచించేందుకు అధునాతన ఇంజనీరింగ్, శుద్ధి చేసిన డిజైన్‌తో కలిపి అర్థవంతమైన ఆవిష్కరణకు ఒప్పో నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

అక్రమ ఆక్రమణలు తొలగింపు

విశాలాంధ్ర - గన్నవరం : గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ నుంచి ఆగిరిపల్లి వెళ్లే రోడ్డు ఎల్ల తరబడి ఆక్రమాలకు గురవుతుందని స్థానికులు ఆరోపిస్తు న్నారు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు స్థానిక రోడ్డుకు ఇరు వైపుల అక్రమానాలు తొలగించి విధంగా అధికారులను పోలీసులను రంగంలో దింపారు నెలరోజుల ముందు అనుమతులు లేకుండా రోడ్డును ఆక్రమించి వ్యాపారం నిర్వహిస్తూ ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఆక్రమాణాలను తొలగించడం ఎమ్మెల్యే ను అధికారు లను పలువురు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక సంస్థలకు నిధులు, విధులు, సర్వాధికారాలు ఇచ్చి ప్రోత్సహించిన నాడే 73వ రాజ్యాంగ సవరణ ప్రతిఫలం ఉంటుందని అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ)జాతీయ ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు తెలిపారు. 32వ జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా జాస్తి వీరాంజనేయులు మహాత్మ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 1993వ సంవత్సరం ఏప్రిల్ 24 నుంచి పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు.